స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 15 సంచిక 127 | హైదరాబాద్ | గురువారం | 17-5-1962 | 4 పేజీలు 7 నయాపైసలు

రాజస్థాన్‌లో యురేనియం నిల్వలు

కొన్ని జిల్లాలలో ఉన్నటుల వెల్లడి

న్యూఢిల్లీ, మే 17

గడచిన కొన్ని సంవత్సరాలలో ఆటమిక్ మినరల్స్ డివిజన్ జరిపిన సర్వేవల్ల రాజస్థాన్‌లోని ఉదైపూర్, భిల్వారా, అల్వార్, దుంగార్‌పూర్, ఝున్‌ఝున్ జిల్లాలలో యురేనియం ఖనిజం ఉన్నటుల వెల్లడయింది. ఈప్రదేశాలలో కొన్నిచోట్ల ఎంతగా యురేనియం ఖనిజం లభించేది మదింపు చేయబడింది. ఈ సమాచారం నేడు లోకసభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలుపబడింది.

పక్కా ఇల్లు తుది వేలం

నిజాం షాహీరోడ్‌లో శంకర్ బాగ్‌నందు 5-8-624 నెంబర్ గల ఇల్లు, నల్లా, లైట్, ఫ్లష్ సౌకర్యములుగల దానిని 20-5-62 ఆదివారం ఉ॥ 9-00 గం. లకు వేయబడి స్వాధీనపరచబడును.

లక్కీ ప్రాపర్టీ ఆక్షనీర్స్

ఇసామియాబజార్, హైద్రాబాద్.

బొగ్గురవాణా అవరోధాల తొలగింపునకు సమీకృత చర్య

ఈనెల 14 వ తేదీన సమాచార పౌర సంబంధాలశాఖ కార్యాలయంలో ఢిల్లీలోని ఇరానియన్ దౌత్య కార్యాలయంలోని సాంస్కృతిక కాన్సులర్ మహ్మద్ తఫజులి పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగించారు.

కార్యక్రమం తయారీకి భారతప్రభుత్వ నిర్ణయం

గనులు ఇంధనశాఖ పద్దులపై చర్చలో శ్రీ కె. డి. మాలవీయ ప్రకటన

న్యూఢిల్లీ, మే 16

బొగ్గురవాణాలోగల అవరోధాల తొలగింపు, త్వరితగతిన నిర్ణీత స్థలాలకు బొగ్గును అందించడానికి రైళ్ళతోపాటు నదులు మరియు రోడ్డు రవాణా సౌకర్యాలు వినియోగించుకోబడుతాయని ఇందుకై సమీకృత పథకాన్ని ఒకటి రూపొందించుటకు ప్రభుత్వం నిర్ణయించిందని నేడు లోకసభలో గనులు మరియు ఇంధన శాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవీయ ప్రకటించారు.

తమ మంత్రాంగపు పద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ వీరు ప్రయివేటు విభాగానికి ప్రభుత్వం మరికొన్ని సౌకర్యాల కల్గించదలుస్తున్నదని ఉత్పత్తిని హెచ్చించేందుకు బాధ్యతతీసుకుంటే బొగ్గుధరను కొంత హెచ్చించడానికి సిద్ధమేనని తెలిపారు వీరి సమాధాన అనంతరం వీరి శాఖకు సంబంధించిన రు. 75 కోట్ల బడ్జెట్ పద్దులు సభచేఆమోదింపబడినవి.

పశ్చిమబెంగాల్‌లో గనుల త్రవ్వకపు హక్కుల గూర్చి కేంద్ర ప్రభుత్వానికి పశ్చిమబెంగాల్ రాష్ట్ర ప్రభుత్వానికి ఏర్పడిన వివాదాన్ని శ్రీ మాలవీయ ప్రస్తావించారు. ఈ వివాద పరిష్కారానికి తాము త్వరలో కలకత్తా వెళ్ళుతున్నామన్నారు. గుజరాత్‌లోని కోయలిలో నిర్మింపనున్న నూనె శుద్ధి కర్మాగారాన్ని మరో చోట నిర్మించాలనే ప్రతిపాదనను ఈ మంత్రి నిరాకరించారు.

తొలుత ఈశాఖ పద్దులపై జరిగిన చర్చలో నూనె మతివద్ద నిర్మింపబడిన ప్రభుత్వ నూనె శుద్ధి కర్మాగారములో పనిజరుగుతున్న తీరుపై తీవ్రమైన విమర్శ జరిగింది. ఈ రీఫైనరీలో పని మందగించడంపై విచారణకు ఉన్నతాధికార కమిటీనివేయాలని పి. ఎస్. పి ప్రతినిధి హేంబారువాహోరారు

తటస్థరాజ్యాల ఆర్థిక మహాసభ

న్యూఢిల్లీ, మే 16

ఈ సంవత్సరము మే, జూన్ నెలలో ఐక్యఅరబ్ రిపబ్లిక్ యుగోస్లావియాలు జరుపనున్న తటస్థ రాజ్యాల ఆర్థిక మహాసభలో భారతదేశము పాల్గొనగలదు.

నేడు లోకసభలో డా॥ ఎల్. ఎం. సంఘ్వి వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ విదేశాంగ వ్యవహారాల ఉపమంత్రి దినేశ్‌సింగ్ ఈ సమాచారాన్ని తెలిపారు. ఈ మహాసభలో ఆర్థిక సహకార అవకాశాలు, ఇండియాలాంటి అభివృద్ధిని కాంక్షించే దేశాల సమస్యలు చర్చింపబడగలవు.

కాశ్మీర్‌పై భద్రతా మండలి సమావేశం వాయిదా

న్యూయార్క్, మే 16

రేపు కాశ్మీర్ సమస్యపై జరుగవలసిన భద్రతామండలి సమావేశం భారతదేశం ఈతేదీనిగూర్చి తెలిపిన అభ్యంతరం వల్ల జరగడం లేదు.

ఏతేదీన భద్రతామండలి కాశ్మీర్ సమస్యను చర్చించాలనే విషయమై సంప్రదింపులు జరుగుతున్నాయి. బహుశః మే 28 న భద్రతామండలి సమావేశం కావచ్చు.

— —

సిలోన్ వార్తా పత్రికల స్వాధీనపు బిల్లు

28వ తేదీన మంత్రిమండలి పరిశీలన

కొలంబో, మే 16

సిలోన్ జాతీయ వారపత్రికలప్రభుత్వము స్వాధీనము చేసుకునేందుకు సంబంధించిన అధికార బిల్లును ఈ నెల 28వ తేదీన సిలోన్ మంత్రిమండలి పరిశీలిస్తుంది. సిలోన్ పార్లమెంటు జూన్ మధ్యలో రద్దవుతుంది. ఈ లోగానే ఈబిల్లు ప్రతిపాదింపబడగలదని ఆశింపబడుచున్నది.

థాయిలాండ్‌కు యు.ఎస్. సైనికుల చేరవేత

పథెట్‌లావో దళాల పురోగమనాన్ని అరికట్టడానికై

బాంగ్‌కాక్, మే 16

ఇక్కడికి నూరు మైళ్లు ఉత్తరాన కల ఒకథాయివిమానాశ్రయంలో 12 అమెరికన్ సూపర్‌సాబ్రెజెట్ ఫైటర్ విమానాలు దిగినవి, రేపు మరో ఎనిమిది విమానాలు రాగలవు. సముద్ర మార్గాన 18 వందల నౌకాదళ పైనికులు థాయిలాండ్‌కు వస్తున్నారు.

లావోస్ నుండి ముందుకు వస్తున్న కమ్యూనిస్టు అనుకూల దళాల ఎట్టి దురాక్రమణకు దిగకుండా అరికట్టడానికై అమెరికా చేయగల కృషికి ఈ యు.ఎస్. సైనికులు అగ్రగామిగా పనిచేయగలరు. నేడు ఫిలిప్పైన్స్ నుండి బాంగ్‌కాక్‌కు వాల్లు హెర్‌కులెస్ రవాణా విమానాలు నేడు వచ్చాయి. ఇట్టివిమానాలు మరికొన్ని త్వరలో రాగలవు. ఇవి అమెరికన్ సైనికుల పూర్తిగా థాయిలాండ్ లావోస్ సరిహద్దులోశాఖ సరిహద్దుకు సమీపంలో దించగలవు.

అమెరికా పడవ నౌకాదళ సైనికుల తీసుకొనివస్తున్న మూడు నౌకలు ఇందులో ఒకటి హెలికాప్టర్ల వాహక నౌక పయాంజులసంధికుండి బయలుదేరినవి. ఇవి 24 నుండి 36 గంటలలోగా బాంగ్‌కాక్‌కు చేరువగా రాగలవు. మెకాంగ్‌నది ప్రాంతానికి యు. ఎస్. సైనిక పోరాట దళపు 57 వ రెజిమెంట్ సైనికులు వెయ్యిమంది వంపబడినారన్న వార్త మను థాయిలాండ్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ఖండించారు.

థాయిలాండ్ విదేశాంగ మంత్రి థనట్‌కోమాన్ ఐక్యరాజ్య సమితి జోక్యాన్ని కోరేముందుగా అమెరికాతోపాటు ఆస్ట్రేలియా గూడా థాయిలాండ్‌కు సైనిక సహాయాన్ని పంపవచ్చునని కాని ఇప్పుడే పరిస్థితి అంత తీవ్రంగా చెడిపోలేదని తెలిపారు.

సింగపూర్‌లో బ్రిటిష్ సైనిక ప్రతినిధి ఒకరు మాట్లాడుకూ థాయిలాండుకు తోడ్పడవలసిందిగా బ్రిటిష్ ఎట్టి సూచన ఇవ్వబడలేదని అన్నారు. న్యూజిలాండ్ ప్రధాని కీత్‌హోలెకు తమ ప్రభుత్వం ప్రసిడెంట్ కెన్నడి చర్యను పూర్తి బలపరుస్తున్నదన్నారు.

వైనాలో పెకింగ్ పీపుల్స్ డైలీ పత్రిక అమెరికా సప్తమదళాన్ని థాయిలాండ్‌కు పంపుతూ లావోస్ అంతర్యుద్ధాన్ని విస్తరింప దలుస్తున్నదని ఏసమయంలోనైనా లావోస్‌లో ప్రవేశానికి కాచుకొని ఉన్నదని వినరిగించింది. థాయిలాండ్‌కుసైన్యాన్ని పంపవలసిందిగా న్యూజీలాండ్ ప్రభుత్వాన్ని యునైటెడ్ స్టేట్సు కోరిందని నేటిరాత్రి ప్రకటింపబడింది.

బ్రిటన్ మద్దతు

లండన్, మే 16

లావోసులో ఏర్పడిన పరిస్థితివల్ల యునైటెడ్ స్టేట్సు తీసుకుంటున్న సైనికచర్యను బ్రిటన్ ఆమోదించింది. పథెట్‌లావో దళాలు ముందుకు చొచ్చుకొనిరావడం ప్రమాదకరమని జెనీవా మహాసభలో సూచించిన విధముగా ఈసమస్య సంప్రదింపులద్వారా పరిష్కృతం కావాలని అమెరికా బ్రిటన్‌లు రెండూ వాంఛిస్తున్నవని బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి తెలిపారు.

థాయిలాండ్‌కు ఎందుకు ప్రమాద పరిస్థితి ఏర్పడింది? అన్న ప్రశ్నకు ఈ ప్రతినిధి సమాధానమిస్తూ లావోస్ పరిస్థితి విషమించడం థాయిలాండ్‌కు ప్రమాదకరమే ననీ లావోస్ కమ్యూనిస్టుదళాలుచేసేదానికై అంతా ఆధారపడి ఉంటుందని అన్నారు.

— —

చిత్తూరు ఉప ఎన్నికకు కాంగ్రెసు అభ్యర్థి

విజయవాడ, మే 16

చిత్తూరు పార్లమెంటరీ నియోజక వర్గమునుండి లోకసభకు జరిగే ఉప ఎన్నికకు కాంగ్రెసు అభ్యర్థిగా టి. ఎస్. విశ్వనాథరెడ్డి సెలక్టు చేయబడినటుల పి. పి. సి. అధ్యక్షులు గొట్టిపాటి బ్రహ్మయ్య ఇక్కడ వెల్లడి చేశారు.

వేములవాడ దేవాలయనిధులనిర్వహణ

అనధికార కమిటీని వేయాలని కార్మిక మంత్రి శ్రీ గురుమూర్తి సూచన

వేములవాడ, మే 16

తెలంగాణలో ప్రఖ్యాత క్షేత్రమైన వేములవాడలోని శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయ నిధుల్ని నిర్వహించడానికి అనధికారులతో ఒక కమిటీని వేయాలని రాష్ట్రకార్మికమంత్రి శ్రీ బి.వి. గురుమూర్తి సూచించారు.

గతవారంలో వేములవాడ మండల కాంగ్రెసు కమిటీ శ్రీ గురుమూర్తికి సన్మానం జరిపి స్వాగతపత్రం అందజేశారు.

వేములవాడ దేవాలయానికి ఏడాదికి 4 లక్షల ఆదాయం వస్తున్నది ఇంతకన్న తక్కువాదాయం ఉన్న దేవాలయాల నిధుల నిర్వహణకే కమిటీలుంటున్నప్పుడు వేములవాడ దేవాలయానికై, అనధికారుల కమిటీ ఏర్పాటు కాకపోవటంపట్ల మంత్రి శ్రీ గురుమూర్తి విచారం వెల్లడించారు.

వేములవాడలో యాత్రికుల సౌకర్యార్థ ఒకసత్రంకూడా నిర్మించబడాలని ఆయన కోరారు.

తలకత్తారేవు పరిస్థితిలో మెరుగు

కలకత్తా, మే 16

కలకత్తారేవులో నౌకల రాకపోకల పరిస్థితిలో నిన్న కాన్పించిన అభివృద్ధికర పరిస్థితి నేడుగూడా వరిపోషింపబడింది. 40 మంది హుగ్లీనదిపైలెట్‌లు రాజీనామా ఇవ్వడమువల్ల నౌకల రాకపోకలలో ప్రతిష్టంభన ఏర్పడి నేటికి 16 రోజులయింది.

రెండు నౌకలు రేవు ఆవలికి వెళ్ళగా నేడు మూడు నౌకలు రేవులోనికి చేరినవి. 12 నౌకలు రేవులోనికి వచ్చుటకై ఆవల వేచి ఉన్నవి. ఈ రేవులో ఇప్పుడుగల మొత్తం నౌకల సంఖ్య 68.

— —

అల్జీరియా భవిష్యత్

ప్యారిస్, మే 16

జులై మొదటితేదీన అల్జీరియాలో స్వయం నిర్ణయ ఓటు తీసుకోబడుతుంది. ఈ విధముగా అల్జీరియా భవిష్యాన్ని నిర్ణయించ ఫ్రెంచి మంత్రిమండలి నేడు నిర్ణయించింది.

ప్రధాని శ్రీ నెహ్రూ శ్రీనగర్ రాక

విమానాశ్రయంలో ఘన స్వాగతం

శ్రీనగర్, మే 16

భారత ప్రధాని శ్రీ నెహ్రూ, కుమార్తె ఇందిరాగాంధీతో సహా యీ మధ్యాహ్నం శ్రీనగర్ చేరారు.

విమానాశ్రయములో ఆయనకు కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాంమహ్మద్ కాశ్మీర్ మంత్రులు, లెఫ్టినెంట్ జనరల్ థిక్రంసింగ్, కాశ్మీర్ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ సర్దార్ కె.ఎం. ఫడికర్‌లు స్వాగతమిచ్చారు.

ఆయన విమానాశ్రయంనుండి పదిమైళ్ళదూరానగల చష్మాషాహి అతిథి భవనానికి వెళ్ళారు. దారిపొడవునా ప్రజలు ఆయనకు హర్షధ్వానాలతో స్వాగత మిచ్చారు. ఆయన కారులో వెళ్లుతుంటే మిద్దెలనుండి రోజారేకులు జల్లబడినాయి.

కొయినా ప్రాజెక్టు నుండి విద్యుచ్ఛక్తి ఉత్పాదన

తొలి జనరేటర్‌కు ప్రారంభోత్సవం

కొయినా, మే 16

బొంబాయికి ఆగ్నేయముగా 160 మైళ్ల దూరములో సహ్యాద్రిపర్వతాలలో ఏర్పరచబడిన కొయినా హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్టు తొలిదశలో స్థాపింపబడే నాలుగు 60వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి యంత్రాలలో తొలి జనరేటర్‌కు నేడు ప్రారంభోత్సవము జరిగింది.

వేదమంత్రాల పఠనముతో ముఖ్యమంత్రి వై.బి. చ్యవన్ డామ్ స్థలానికి 16 మైళ్ళ క్రిందగల పోప్లివవర్ హౌస్‌లో జనరేటర్‌కు ప్రారంభోత్సవము చేయడముతో బొంబాయికి విద్యుచ్ఛక్తి సరఫరా మొదలయింది. ఈ కార్యక్రమానికి పంజాబు, మధ్యప్రదేశ్ గవర్నర్‌లు ఎన్. వి. గాడ్గిల్, పాచ్. వి. పటాస్కర్ హాజరయినారు.

ఈ కార్యక్రమానికి ప్రధాని నెహ్రూ, మహారాష్ట్రగవర్నరు డా॥ పి. సుబ్బరాయన్, కేంద్రఆర్థికమంత్రి మురార్జీదేశాయి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి కాంగ్రెసు అధ్యక్షులగు శ్రీ సంజీవరెడ్డినుండి సందేశాలు అందినవి.

వర్కింగ్ జర్నలిస్టుల గ్రాట్యుటి

గరిష్ఠ పరిమితిని గూర్చి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 16

వర్కింగ్ జర్నలిస్టులకు చెల్లించవలసిన గ్రాట్యుటికి పెట్టబడిన పన్నెండున్నర నెలల వేతనపు గరిష్ఠ పరిమితి స్వచ్ఛంద రాజీనామాకు మాత్రమే వర్తిస్తుంది కాని రెగ్యులర్‌గా జరిగే రిటైర్‌మెంట్‌కు వర్తించదని నేడు స్పష్టం చేయబడింది.

రెగ్యులర్ రిటైర్‌మెంట్‌లో సర్వీసునుబట్టి ఏడాదికి పదిహేను రోజుల చొప్పున గ్రాట్యుటి ఇవ్వబడుతుంది.

స్వచ్ఛందంగా రాజీనామా ఇచ్చి గ్రాట్యుటి పొందడానికై అర్హత పది సంవత్సరాల సర్వీసు ఉన్నవారికి లభిస్తుంది.

— —

బర్మాలో షాన్ తిరుగుబాటు దారులు

రహస్య స్థావరం

బర్మాసైన్యం కైవసం

రంగూన్, మే 16

బర్మాలోని దక్షిణషాన్ రాష్ట్రంలో షాన్ తిరుగుబాటు దారులు మరియు కోమిన్‌టాంగ్ శేషసైనికుల రహస్య స్థావరాన్ని నావంగ్‌పాలన్ వద్ద పట్టుకున్నటుల బర్మా సైన్యం ప్రకటించింది. ఈ స్థావరము థాయి సరిహద్దుకు 16 మైళ్ళ దూరము లోఉన్నది.

దక్షిణ వియత్‌నామ్‌లో అరెస్టులు

సైగాన్, మే 16

గడచిన రెండుదినాలనుండి దక్షిణ వియత్‌నామ్‌లో పలువురు ప్రముఖ ప్రతిపక్షనాయకులు సైనికాధికారులు సివిలియన్‌లు అరెస్టు చేయబడినారని అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది. వీరు సైనిక వ్యాయస్థానము ఆదేశముపై అరెస్టు చేయబడినారు. 1960 నవంబర్ లోట్ పారాట్రూపర్ల గ్రూపు ప్రభుత్వాన్ని పడగొట్టడానికై చేసిన కుట్రను విచారించడానికి ఈ సైనిక వ్యాయస్థానము ఏర్పరచబడింది.

5 గురు ఫ్రెంచి మంత్రుల రాజీనామా

ప్యారిస్, మే 16

ఫ్రెంచి ప్రభుత్వంలో కాథలిక్, ఎంఆర్. పి.కి చెందిన 5గురు మంత్రులు నేడు మంత్రిమండలి సమావేశం ప్రారంభమైన తరువాత అరగంటలో వాకౌటు జరిపి తమ మంత్రి పదవులకు ఆ తరువాత రాజీనామాలిచ్చారు.

వారు తమ రాజీనామాలను గురించిన ప్రకటన చేశారు కూడా.

నేడు రాజీనామాలుచేసిన మంత్రులు వీరు: రాబర్టు బ్యూరన్ (పి.డబ్లు.డి. మంత్రి), పాల్ బాకన్ (కార్మిక మంత్రి), జోసెఫ్ ఫాంటెనే (ఆరోగ్య మంత్రి), మాజీ ప్రధాని పీరీఫ్లిమ్‌లిన్ (సహకార శాఖ మంత్రి), మారిస్ స్కూమన్ (ప్లానింగ్ మంత్రి).

ప్రెసిడెంట్ డిగాల్ నిన్న వెల్లడించిన ఐరోపా విధానంపట్ల అభిప్రాయ భేదాలతో వీరు రాజీనామాచేశామని తెలియజేశారు. నేటి ఉదయం వీరు ఎలిజీప్యాలెస్‌లో ప్రెసిడెంటు డిగాల్‌తో 31 నిముషాలు చర్చలు జరిపి రాజీనామాలు అందజేశారు. గత రాత్రి పార్టీనాయకుల సమావేశంలో వీరు తమ రాజీనామాలివ్వనిశ్చయించదలచినట్లు తెలిపి ఉన్నారు.

థాయిలాండ్‌లోకి 2వేల లావోస్ సైనికుల పరారి

నాయ్‌థా పతనం తర్వాత జరిగిందట

హాంకాంగ్, మే 16

నామ్‌థా పతనమైన తర్వాత 2వేల మంది లావోస్ ప్రభుత్వము మరియు థాయి మరియు జాతీయ చైనాసైనికులు థాయిలాండ్‌కు పారిపోయారని కమ్యూనిస్టు అనుకూల పథెట్ లావో రేడియో ప్రకటించింది. ఈ పారిపోయిన వారిలో పలువురు యు. ఎస్. సలహాదారులు లావోస్ ప్రభుత్వ దళాల కమాండర్ ఉన్నారట. వీరి నందర్ని థాయిలాండ్ ప్రభుత్వము స్వీకరించిందని తిరిగి పోరాటానికి పంపుటకు ఆయత్తం చేస్తున్నదని ఈ రేడియో పేర్కొన్నది.

హైద్రాబాద్‌లో సరస ధరల వైద్యశాలలు

ఏర్పాటుచేయటానికి కార్పొరేషన్ తలంపు

హైద్రాబాదు, మే 16

హైద్రాబాదు డివిజన్‌లో సరస ధరల వైద్య చికిత్సశాలలను నెలకొల్పాలన్న ప్రతిపాదనను నగర మున్సిపల్ కార్పొరేషన్ పరిశీలిస్తున్నది. ఈ నమూనా వైద్య (చికిత్స) శాలలు నిజాంద్రాబాదు డివిజన్ ప్రాంతాలలో గత 8 యేండ్లుగా నిర్వహించబడుచున్నవి.

సి. బాము డివిజన్‌లో మున్సిపల్ ఖర్చుపై కార్పొరేషన్ సరసధరలఆస్పత్రులు నడుపబడుచున్నవి. ప్రతి ఆస్పత్రి నిర్వహణ ఖర్చుల్రంద యేటారు. 17 404 లు వ్యయమగుచున్నది ఈ సంస్థకు సాలునకు ఆదాయము రూ. 8 వేలు.

హైద్రాబాదు డివిజన్‌లో మున్సిపల్ కార్పొరేషన్ ఖర్చుతో సరసధరల ఆస్పత్రులు నిర్వహించాలన్న ప్రతిపాదనకు రాష్ట్ర వైద్యశాఖ డైరెక్టర్ ఆమోదం లభించిందని తెలుస్తున్నది.

— ...

అణు పరీక్షలకు సోవియట్ సన్నాహం

వార్సా (పోలెండ్), మే 16

యు. ఎస్. అధ్యక్షులు కెన్నడి అణుయుద్ధము చేస్తానని బెదరిస్తున్నందున తాము గూడా అణుపరీక్షలు సాగించడానికి సిద్ధపడు తున్నటుల సోవియటు ప్రధాని కృశ్చేవ్ ఇక్కడ నేడు తెలిపాడు.

కరీంనగర్ - నిజామాబాద్‌లో పారిశ్రామిక వాడలు

నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ పూనిక

హైద్రాబాద్, మే 16

రు. 20లక్షల వ్యయముతో రాష్ట్ర ప్రభుత్వము కరీంనగర్‌లో పారిశ్రామిక వాడను నిర్మించగలదని లఘు పరిశ్రమలమంత్రి డాక్టరు ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య నేడు వెల్లడి చేశారు.

కరీంనగర్‌లో నిర్మించబడే పారిశ్రామిక వాడలో పదహారు యూనిటులు ఉంటవి. ఈ వాడను ఏర్పరచడానికై భూమి సేకరించబడి పారిశ్రామిక వేత్తలు ఒకొక్కరికి రు. 500 చొప్పున డిపాజిట్ తీసుకోబడింది. ఈ పారిశ్రామిక వాడలో సైకిల్ స్పేర్ పార్టుల ఇత్తడి, స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రల పరిశ్రమలు ఏర్పరచబడుతవి. త్వరలో భవనాలు నిర్మింపబడి, ఆరు నెలల్లోగా ఈపారిశ్రామికవాడ పని చేయప్రారంభిస్తుంది. ప్రభుత్వసహాయంతో 22యూనిట్లుగలపారిశ్రామికవాడ నిజామాబాదులోగూడా నిర్మించబడుతుంది. ఈయూనిట్లకై ప్లాటు వివిధ పారిశ్రామిక వేత్తలకు అలాట్ చేయబడినవి.

బారాదరిలో 12 యూనిట్లుగల పారిశ్రామిక స్టేటులో పని జరుగుచున్నది.

— —

బొంబాయిలో హోటల్ వర్కర్ల సమ్మె

నగరమంతటా పలహారశాలలు బంద్

బొంబాయి, మే 16

నేడు బొంబాయి హోటల్ వర్కర్లు సమ్మెచేయడమువల్ల గ్రేటర్ బొంబాయిలో మూడుపాళ్ళ వరకు హోటళ్ళు రెస్టారెంట్లు మూసివేయబడ్డాయి.

పర్యటకులకు ఇబ్బందికలుగకుండా రెసిడెన్షియల్ హోటళ్ల సిబ్బంది మాత్రము యీ సమ్మెలో చేరకుండా బొంబాయి లేబర్ యూనియన్ నిర్ణయించింది.

ఆర్.టి.సి. సర్వీసులకు కల అవరోధాలు

రవాణా కార్మికశాఖలమంత్రి బి.వి. గురుమూర్తి ప్రస్తావన

హైద్రాబాద్, మే 16

తగినన్ని వర్క్‌షాపులు లేకపోవడం విడిభాగాల కొరతవల్ల ఆర్. టి. సి. సర్వీసులు అనుకున్నంత సమర్థంగా నిర్వహించడానికి వీలులేకుండా పోతున్నదని రవాణా కార్మికశాఖల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి నేడు పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

ఇట్టి కొరతలు అవరోధాలవల్లనే గడచిన ఒక సంవత్సరంనుండి కరీంనగర్ జిల్లాలో 20 బస్ ఫోర్డుబస్సులు మూలబడి ఉన్నాయని ఈమధ్యనే కార్పొరేషన్ 27 క్రొత్త బస్సుల పంపిందని వీరన్నారు. వరంగల్ మహబూబ్‌నగర్ జిల్లాలోను ఆర్. టి. సి. బడుకున్నదన్నారు వీరు.

బస్సుల కొరత ఉన్నది. జిల్లాలకై రోడ్డు రవాణాసలహాబోర్డుల ఏర్పాటు చేయుమని కొందరు ఒక ప్రతిపాదన చేశారని కాని జిల్లా పరిషత్తుల స్టాండింగ్ కమిటీలు రోడ్డు రవాణా సమస్యల చూచేందుకు ఉన్నందున ఇట్టి ప్రత్యేక కమిటీలు అవసరం లేదని తమ అభిప్రాయమిని చెప్పారు గురుమూర్తి.

హైద్రాబాద్, నికింద్రాబాద్ నగరాలలో ఆర్. టి. సి. బస్సుల కొరత ఉన్నదని చెప్పుతూ జనాభా రోజు రోజుకూ పెరుగుతున్నందున ఇట్టి పరిస్థితి ఏర్పడుతున్నదని జంటనగరాలలో క్రొత్తగా కాలనీలు ఏర్పరచబడే ప్రతి స్థలానికి ఆర్.టి.సి. సర్వీసు ఏర్పరచవలసి వస్తుందని తెలిపారు.

మద్యనిషేధ కార్యకర్తల అఖిలభారత సభ

హైదరాబాదులో అక్టోబర్‌లో జరుపనుంకల్పం

హైదరాబాదు, మే 16

మద్యనిషేధ కార్యకర్తల అఖిలభారత సభ ఈ సంవత్సరము అక్టోబరులో జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మద్యనిషేధ కమిటి ఈ సభను ఏర్పరుస్తున్నది. తాము మద్యాన్ని సేవించక ఇతరులు గూడా మద్యాన్ని త్రాగకుండా చేసే వారిని రాష్ట్ర కమిటీ సభ్యులుగా చేర్చుకుంటుంది. ఇట్టి సభ్యుల కనీసము లక్షమందినయినా చేర్పించాలని ఈ కమిటీ సంకల్పము ప్రజాసహకారము ద్వారా మద్యనిషేధాన్ని విజయవంతము చేయడమే దీని ఆశయమ్మని గూడా.

గోవాలో యూనివర్సిటీ ఏర్పాటు

విద్యా సమీక్షా సంఘనివేదిక అందిన తర్వాత నిర్ణయం

న్యూఢిల్లీ, మే 16

గోవాలో విద్యా విభాగాన్ని సమీక్షించి దాని విస్తరణావకాశాన్ని గురించి ప్రభుత్వానికి విపారుసులు కావించేందుకు ఏర్పాటయిన సంఘం యీ వెలాళరుకు తన నివేదికను అందచేయగలదని తెలుస్తున్నది.

విదేశ వ్యవహారాల డిప్యూటి మంత్రి శ్రీ దినేశ్ సింగ్ లోకసభలో యీ విషయమై ఒక నిర్ణయం తీసుకోగలదని తెలుపుతూ ఈ సంఘం నివేదిక చేరిన తర్వాత గోవాలో యూనివర్సిటి స్థాపనవిషయం తేల్చబడుతుందన్నారు.

ప్రస్తుతం యీ సంఘం గోవాలో పర్యటిస్తున్నది-

గోవా విద్యా విధాన సమీక్షా సంఘంలో గోరఖ్పూర్ యూనివర్సిటి మాజీ వైస్ ఛాన్సలర్ శ్రీ వి. ఎస్. ఝా. ధార్వాడ కాలేజి ప్రిన్సిపాల్ ప్రొ॥ ఆర్మాండో మెనెజెస్, విద్యాశాఖ అధికారిణి శ్రీమతి వి. మూన్లీ ఉన్నారు.

సీటో అత్యవసర సమావేశం

లావోస్ సమస్యపై చర్చకు బాంకాక్‌లో ఏర్పాటు

బాంకాక్, మే 16

లావోస్ పరిస్థితిని గురించి చర్చించడానికి అత్యవసరంగా బాంగ్‌కాక్‌లో సీటో మంత్రిమండలి సమావేశం త్వరలో జరుగుతుందని థాయి విదేశాంగ మంత్రి థానట్ ఖోమన్ నేడు ప్రకటించాడు. ఇందుకై తేదీనిర్ణయం జరుగలేదు.

సీటో కార్యదర్శి పోట్ సరాసిన్ ప్రస్తుతం ఒక సమావేశంలో పాల్గొంటూ మనిలాలో ఉన్నాడు. సీటో సమావేశంద్వారా ఆతడు ఆ సమావేశము మధ్యలోనే తిరిగి రావాల్సి ఉంటుందట.

ఆయుర్వేద పండితునికి సన్మానం

తెనాలి, మే 16

శ్రీ లక్ష్మీపతి ఆయుర్వేద గురుకులమునందు జరిగిన ప్రొవిజనల్ రిజిష్టర్డు ఆయుర్వేద వైద్యుల శిక్షణా తరగతుల మూడవ బ్యాచుకు ఆయుర్వేదాచార్య శ్రీ తేళ్ల మూర్తుల గురుబాధం ప్రారంభోత్సవము జరిపారు-

శ్రీ లక్ష్మీపతి ఆయుర్వేద గురుకులమ్ సంస్థాపకులు శ్రీ కవిరాజమోహన్ గురుకులమ్ ప్రారంభించినప్పటి నుండి జరిగిన కార్యక్రమము వివరించారు

ఆంధ్ర ఆయుర్వేద మెడికల్ ప్రాక్టీషనర్సు రిజిస్ట్రేషన్ చట్టం ప్రకారము ఆంధ్ర ఆయుర్వేద బోర్డులో రిజిష్టరు పొంది పరీక్షలకు హాజరు కావలసిన వైద్యులకు బోర్డు వారు నిర్ణయించిన సిలబస ననుసరించి (1) ఆయుర్వేద మూల సిద్ధాంతములు శారీరము, (2) స్వాస్థ్యవిజ్ఞానము, గ్రామ పారిశుద్ధ్యం 8) ద్రవ్య విజ్ఞానము (4) రోగ విజ్ఞానము, చికిత్సా విజ్ఞానము (క.) ప్రసూతి విజ్ఞానము, (6) ప్రతిపత్తి విజ్ఞానము ఫస్టుఎయిడులను గురించి శిక్షణ యివ్వబడుచున్నది. యిప్పటి వరకు శిక్షణ పొందిన వారు గురుకుల పరీక్షలలో, బోర్డు పరీక్షలలో కృతకృత్యులయినవారని గ్రామ వైద్యుల విజ్ఞానాభివృద్ధికి ప్రయోజకరమైన కార్యక్రమము నడువబడుచున్నదని, దేశములో రిజిష్టరు పొంది పరీక్షలకుహాజరైన వైద్యులు వేలసంఖ్యలో గలరని వీరందరు ముందుకు రాగలిగితె శ్రీ లక్ష్మీపతి ఆయుర్వేద గురుకులము శాఖలు జిల్లాల వారిగా యేర్పాటు చేయగల ఆలోచన గలదని చెప్పారు

మధ్యాహ్నం శ్రీ తేళ్లమూర్తుల గురువాధానికి సన్మానము జరిగింది. సన్మాన సభకు ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి ఉపాధ్యక్షులు శ్రీ చందుసుబ్బారావు అధ్యక్షత వహించారు. శ్రీ కవిరాజమోహన్, వి, నాగేశ్వరశర్మ, టి. వెంకట చలపతి ఉపన్యసించారు. తరువాత సభాధ్యక్షులు 45 సంవత్సరములఆయుర్వేదోద్యమ చరిత్రను సమీక్షించిపదేండ్ల మధ్య జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను అభినందించారు. శ్రీ రమేష్ బాబు వందన సమర్పణతో సభముగిసింది.

శుభవార్త

ఆల్ యిండియా నాన్ యడిబుల్ ఆయిల్ యిండస్ట్రీ అసోసియేషన్ 4749/A, న్యూ లోయగూడ, సికింద్రాబాద్ వారు సంగారెడ్డి, గజ్వేల్, సిద్దిపేట, కరీంనగర్, జనగామ, వార్కట్ పల్లి లను కేంద్రములుగా చేసుకొని వేపకాయలు, వేప విత్తనములు కొనుటకు సంసిద్ధముగా యున్నారు. వలయువారు వివరములకు పైవారితో సంప్రదించండి.

శుభకృత్ సం॥ వైశాఖము॥ తిథి దశమి
సా 6-28 చిత్త వ 2-12
రా వ 8-18 మొ: 9-56 వరకు
(శాలివాహన శకము: 27-2-1884)
17-5-1962 గురువారము

"తనతనతెరువునఁగర్మం
బనుష్ఠితం బైన మేల
యనఘ నివృత్తింగని
శ్రద్ధఁగూర్పఁగానేర్చె
నయంగా వలయు
దాని యెడయం
దతఁడున్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక
ఫోన్. నెం. 35280
17 మే 1962
గురువారము

ఉస్మానియా విశ్వవిద్యాలయములో క్రొత్త శాఖలు

పత్రికలలో ప్రకటితమైన వార్తల ప్రకారము ఉస్మానియా విశ్వవిద్యాలయములో కొన్ని క్రొత్త శాఖలు ప్రారంభము కాగలవని తెలియుచున్నది. ఇందులో నొకటి భాషాశాస్త్రమునకు సంబంధించినది. ఈ విషయమై కొన్ని వివరాలుగూడ పత్రికలలో ప్రకటితమైనవి. విశ్వవిద్యాలయ గ్రాంట్స్‌కమీషన్ ఈ శాఖకు ఆర్థిక సహాయము చేయ నిర్ణయించినట్లు తెలియుచున్నది. కొంతకాలముక్రిందటటాగూర్ శతవార్షికోత్సవాలు జరిగిన సందర్భమున రవీంద్ర స్మారకముగా భాషాశాస్త్రశాఖ ఉస్మానియా విశ్వవిద్యాలయములో స్థాపితము కాగలదని ప్రకటితమైనట్లు మాకు జ్ఞప్తియున్నది. ఈశాఖను నెలకొల్పుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముగూడ ఒకలక్ష రూపాయలు మంజూరు చేసినట్లు మాకుతెలిసినది. దీనికి తోడుగా విశ్వవిద్యాలయ గ్రాంట్స్‌కమీషన్‌నుండి అవసరమైనడబ్బుసంపాదించి ఈశాఖను నెలకొల్పుటకు నిశ్చయించిన విశ్వవిద్యాలయమును మరియు ఉపాధ్యక్షులను మేముహృదయపూర్వకముగా అభినందించుచున్నాము. టాగూర్ అధ్యాపక పదవినొకదానినియేర్పాటు చేయవలెననితత్వార్షికసంఘము చేసిన నిర్ణయము ఇందువలన అమలు జరుగుచున్నది. ఇది సంతోషకరమైన సంగతి.

ఈ సంవత్సరారంభము నుండియే పత్రికారచనలో డిగ్రీ కోర్సును ప్రవేశపెట్ట వలెనని విశ్వవిద్యాలయము నిర్ణయించినట్లుతెలియుచున్నది. ఇదిప్రశంసనీయమైన నిర్ణయము. కొంతకాలమునుండి మన విశ్వవిద్యాలయములోపత్రికారచనకు సంబంధించిన డిప్లొమా కోర్సు మాత్రము నడపబడుచున్నది. ఈ డిప్లొమాకోర్స్ ఒక సంవత్సరమువరకు పరిమితమైయున్నది. ఇకముందు నిర్వహించనున్న డిగ్రీకోర్స్ తరగతులు ఇతర డిగ్రీకోర్స్‌లతో సమానమైయుండగలవు. అనగా ఈకోర్స్ బహుశః మూడు సంవత్సరముల వరకు పరిమితమై, ఉపాధ్యాయ వృత్తి శిక్షణకు సంబంధించిన డిగ్రీకోర్స్‌వలె నిర్వహించుట జరుగగలదు. ఇప్పటివరకు మన దేశములో పత్రికారచనకు సంబంధించినడిగ్రీకోర్స్ యేవిశ్వవిద్యాలయములోగూడ లేదు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ఈకోర్స్‌ను మొట్టమొదట ప్రారంభించిన గౌరవము దక్కుట మిక్కిలి ముదావహము. మిక్కిలి ఆవశ్యకమైన ఈ కోర్స్‌ను ప్రారంభించినందుకు విశ్వవిద్యాలయమును మేము అభినందించుచున్నాము.

ఈనాడు దేశములో అక్షరాస్యత పెరుగుచున్నది. పత్రికలు చదువువారిసంఖ్య పెరుగుచున్నది. విశేషించి దేశభాషలలో పత్రికలవ్యాప్తి మిక్కిలి అవసరమైయున్నది. వ్యాప్తితో పాటు ప్రమాణాల అభివృద్ధిని గూర్చిగూడ తగిన శ్రద్ధ తీసికొనవలసియుండును. ప్రజలకు కావలసిన సమాచారమును, విజ్ఞానమును అందజేసి ప్రజాభిప్రాయమును రూపొందించవలసిన గురుతరమైన బాధ్యత పత్రికలమీద గలదు. అందుచేత పత్రికాసంపాదకులకు తగిన విజ్ఞానము, సమర్థత మిక్కిలి అవశ్యకము. ఇందుకొరకు కొంత శిక్షణ గూడ మిక్కిలి యవసరము. ఈశిక్షణకు యీనాడు మనదేశములో అవకాశములు చాల తక్కువగా నున్నవి. డిప్లొమాకోర్స్ ఆరు విశ్వవిద్యాలయాలలోమాత్రమే యీనాడు ఉన్నది. డిగ్రీకోర్స్ ఇప్పుడు మొట్టమొదటి సారిగా మనదేశములో ఉస్మానియావిశ్వవిద్యాలయము ప్రారంభించుచున్నది. ఇతరవిశ్వవిద్యాలయాలలోగూడపత్రికారచనలోశిక్షణ నిచ్చు డిగ్రీకోర్స్‌లు ప్రారంభమగుట అవసరము. విశ్వవిద్యాలయ గ్రాంట్స్ కమీషన్ ఇందుకు తగిన సహాయము, ప్రోత్సాహము నీయగలదని ఆశించుచున్నాము.

కొన్ని వారాలక్రింద ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డాక్టర్ సదాశివరెడ్డి గారు వరంగల్‌లో నొక సమావేశమునందు ప్రసంగించుచు అక్కడ వ్యవసాయ, పశువైద్య కళాశాలలను స్థాపించవలసిన అవశ్యకత కలదని అభిప్రాయపడి ఇందుకు అవసరమైన చర్యలను విశ్వవిద్యాలయము తీసికొనగలదని ప్రకటించియుండిరి. ఈమార్గమున ఇప్పటివరకు యేమి కృషి జరిగినదో తెలియదు. వరంగల్‌లో ఈ కళాశాలలు స్థాపించినచో ఆదిలాబాదు, కరీంనగర్, నల్లగొండ, ఖమ్మం మొదలగు జిల్లాలకు ఇందువలన ఉపయోగముకలుగగలదు. శ్రీ సదాశివరెడ్డి గారు ఇందుకొరకు శ్రద్ధతో కృషి గావించినచో ఈరెండు కళాశాలల స్థాపన జరిగి తెలంగాణ ప్రాంతమునకు మహోపకారముగానుండగలదు. వరంగల్‌లో ఒక మహిళా కళాశాల, ఒక న్యాయ కళాశాలగూడ అవసరమై యున్నవి. ఈరెండు కళాశాలల స్థాపనకు యెక్కువ వ్యయ ప్రయాసలు అవసరము లేదు. విశ్వవిద్యాలయముకొంత శ్రద్ధ తీసికొనినచో ఈ సంవత్సరమునుండియే ఈ రెండు కళాశాలలు స్థాపితము కాగల అవకాశము ఉన్నది. డాక్టర్ సదాశివరెడ్డిగారు తెలంగాణ ప్రాంత విద్యాసమస్యలను చక్కగా అవగాహన చేసికొనిన విద్యావేత్తలు; పరిపాలనా దక్షులు. వెనుకబడిన తెలంగాణప్రాంతము పట్ల వారికి సానుభూతి కలదను సత్యము మాకు తెలుసును. అందుచేత వారిహయాములోనే పైన పేర్కొనిన కళాశాలలు స్థాపితమై తెలంగాణ ప్రాంత అవసరములను దీర్చగలవని విశ్వసించుచున్నాము.

ఇండియాకు అవ్యవధిగా భద్రతాసంఘ సమావేశం

కనీసం రెండు మూడువారాల వాయిదాకై ఇండియా, ఘానాల ప్రయత్నం

న్యూయార్క్, మే 16

కాశ్మీర్ సమస్య పరిశీలనను కొనసాగించడానికి భద్రతాసంఘం తిరిగి సమావేశం కావాలంటూ అధ్యక్షుడు డా॥ టింగ్‌పూసియాంగ్ తీసుకున్న నిర్ణయం భద్రతాసంఘం ఇదివరకటి సమావేశం ఏ ఉద్దేశంతో వాయిదా వేసుకున్నదో ఆ ఉద్దేశానికి అనుకూలముగాలేదని లాటిన్‌వర్గాలలో అభిప్రాయం వెల్లడించబడుతున్నది.

డా॥ సియాంగ్ సభ్య దేశాలకు తెలుపుతూ అధికసంఖ్యాకులు భద్రతా సంఘం సమావేశం కావాలంటున్నారు, మీకేమీ అభ్యంతరం లేదుకదా అని అడిగాడట. మామూలుగా ఆలోచించుకోడానికి సమయంకోరే రాజ్యాలు కొన్ని అధిక సంఖ్యాకులు కోరితే మాకేమీ అభ్యంతరం లేదని జవాబు ఇచ్చాయట.

గురువారంనాడు భద్రతా సంఘం సమావేశం జరుగుతుందని డా॥ సియాంగ్ ప్రకటించడం ఆతడిదివరకు సమావేశములో తిరిగి సమావేశము ఏర్పాటయ్యేముందు ఇండియా- పాకిస్తాన్‌లో సంప్రదిస్తానన్న వాగ్దానాన్ని భంగపరచాడని లాటిన్ వర్గాలన్నాయి.

భారత ప్రతినిధివర్గంలోని వారు గురువారంనాడే భద్రతాసంఘంసమావేశమయితే ఇండియా పాల్గొనే వీలు ఉండదనిశ్రీకృష్ణమీనన్ మాత్రమేకాక సలహాదార్లు కూడా వారివారి కాగితాలతో తిరిగి వెళ్ళిపోయారనీ తెల్పుతున్నారు. గురువారంనాడే భద్రతా సంఘ సమావేశం ఉంటుందన్న సూచన ఏమాత్రమూ తెలియలేదనీ కాగా ప్రత్యేక సలహాదారు శ్రీ వి. ఎల్. శర్మ, న్యాయసలహాదారు శ్రీ రావులు గత శుక్రవారంనాడే వెళ్లిపోయారు.

ఈసారి భద్రతాసంఘ సమావేశంలో ఏ విధంగానూ ఉద్రేకాలు పెరుగకుండా జాగ్రత్తగా చూసేందుకు అమెరికా ఉద్దేశించినట్లు తెలుస్తున్నది.

ఎవరోఒకరు భద్రతా సంఘంలో ప్రతిపాదిస్తారనే భావముతో పాకిస్తానే ఒక ముసాయిదా తీర్మానాన్ని సూచించ గలదని కుంటున్నారు. ఈ వివాదం పరిష్కారానికి అమెరికా ఏ విధంగా పనిచేయగలిగేది ఇంకా చూడాల్సిఉందని లాటిన్‌వర్గాలు భావిస్తున్నాయి. భద్రతాసంఘం చేతశాదు అనిపించుకొని సర్వ ప్రతినిధిసభలో అందోళనచేయడానికి పాకిస్తాన్ ఆలోచిస్తున్నట్లుకూడా అనుకుంటున్నారు.

న్యూయార్క్ టైమ్సులో మరో అభూతకల్పన

ఐక్యరాజ్య సమితిలోని భారత శాశ్వతప్రతినిధి శ్రీ సి. ఎస్. ఝా నిన్న న్యూయార్క్ టైమ్స్ విలేఖరి టాంపోప్‌కీనర్ పంపిన ఒకవార్తను ఖండించారు. కేవలం పొరబాటువల్ల అమెరికా 12 సంవత్సరాల క్రితము చైనాను పోగొట్టుకున్నదని అలాగే ఇండియాను కూడా పోగొట్టుకొనేటట్లుందనీ, ఇండియాను పోగొట్టుకుంటే ఆసియా పోయినట్లేననీ శ్రీ ఝా అన్నట్లు ఆ వార్తలో ఉంది.

వాయిదాకు ప్రయత్నం

గురువారంనాడు జరుగుతుందని ప్రకటింపబడిన భద్రతా సంఘ సమావేశాన్ని వాయిదావేయించాలని గత రాత్రి ఘానా, భారతదేశాలు ప్రయత్నించాయి. కనీసం ఒకవారం దినాలయినా భద్రతాసంఘ సమావేశము వాయిదావేసే విషయమై అధ్యక్షుడు డా॥ సియాంగ్ సభ్యదేశాల అభిప్రాయాలు సేకరిస్తున్నాడట. శ్రీమీనన్ తిరిగి న్యూయార్క్‌వచ్చి సమావేశంలో పాల్గొనే అవకాశానికయి భారత దేశం కోరుతున్నది. ఘానా మాత్రం అధికారపూర్వకంగా వాయిదాను కోరింది. ఇండియా భద్రతా సంఘ సభ్యదేశంకాదు-

ఘానా 2వారాల వాయిదాను ఇండియా మూడు వారాల వాయిదాను కోరుతున్నాయి. ఈవాయిదా ప్రతిపాదనల విషయమై తమ కేమీ తెలియదని పాకిస్తాన్ ప్రతినిధివర్గము అంటున్నది మాకు తెలిసినంతవరకు గురువారం ఉదయం భద్రతా సంఘ సమావేశం జరుగుతుంది- అని పాక్ ప్రతినిధివర్గం అన్నది.

కలకత్తాలోని ఆంధ్ర పాఠశాలకు రాష్ట్ర ప్రభుత్వ భూరివిరాళం

హైదరాబాద్, మే 16

కలకత్తాలోని కిడ్డర్‌పూర్‌నందు గల ఆంధ్ర పాఠశాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 5 వేలు విరాళం ఇచ్చింది.

కలకత్తా మునిసిపల్ కార్పొరేషన్‌వారు కాలుకిచ్చినభూమిపై ఈపాఠశాల భవనంనిర్మాణంకావాల్సిఉంది.

పశ్చిమబెంగాల్ విద్యుత్ కేంద్రానికి అమెరికన్ కంపెనీ నుంచి నాల్గు పెద్ద బాయిలర్లు

న్యూయార్కు, మే 16

పశ్చిమబెంగాల్‌లో బందేల్ వద్ద నిర్మించబడుతున్న విద్యుత్ కేంద్రానికి ఒక అమెరికన్ కంపెనీ నాల్గు పెద్ద బాయిలర్లు సప్లయి చేస్తున్నది. కలకత్తాకు విద్యుచ్ఛక్తిని అందజేసే కేంద్రాలలో బందేల్ ఒకటి.

పశ్చిమబెంగాల్ ప్రభుత్వంనుంచి ఈ నాల్గు బాయిలర్లకోసం వచ్చిన ఆర్డరును గురించిచెబుతూ బాల్‌కాక్ అండ్ విల్‌కాక్స్ అనే ఈ అమెరికన్ సంస్థ తనకు ఇండియా ప్రభుత్వంతో ఇది రెండవ కాంట్రాక్టు అని వెల్లడించింది. ఈ సంస్థ ఇదివరలో దుర్గాపూర్ (పశ్చిమ బెంగాల్)లో విద్యుత్ కేంద్రానికి రెండు బాయిలర్లు సప్లయి చేసింది. ఈ రెండు కాంట్రాక్టులూ. ఇండియా ప్రభుత్వం విద్యుచ్ఛక్తి ఉత్పత్తి ఆధారాలను పెంపొందించుకొనటంలో అమెరికా ప్రభుత్వంచేసే సహాయ కార్యక్రమంలో భాగమే.

బందేల్ వద్ద నిర్మాణమయ్యే ఈ కేంద్రానికి అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సహాయసంస్థ 880 లక్షల డాలర్లు సహాయం ఇవ్వడానికి జరిగిన ఒప్పందంలో ఈ కాంట్రాక్టు ఒక భాగం. బందేల్ కేంద్రం 8,00,000 కిలోవాట్ల శక్తిగలది. ఇది 1964 లో పని ప్రారంభించవలసి ఉన్నది. ఈ బాల్‌కాక్ - విల్‌కాక్స్ బాయిలర్ ఒక్కొక్కటి, చదరపు అంగుళానికి 1600 పౌనుల పీడన శక్తి గలది. ఇవి రీ-హీట్ టైప్ బాయిలర్లు. గంటకు 6,25,000 పౌనుల ఆవిరిని జనింపచేయగలవు.

దుర్గాపూర్‌లో నిర్మాణమవుతున్న 125 మెగావాట్ల పవర్ స్టేషనుకి అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సహాయ సంస్థ ఇచ్చిన 2 కోట్ల డాలర్ల ఋణములో భాగంగా ఆ రెండు బాయిలర్లు వచ్చినవి. ఈ దుర్గాపూర్ కేంద్రం దుర్గాపూర్‌కీ, పరిసర ఉక్కు ఫ్యాక్టరీలకీ, రసాయనిక యంత్రాలకీ, తదితర పరిశ్రమలకి విద్యుచ్ఛక్తి సరఫరా చేస్తుంది.

పశ్చిమాశియా దేశాలకు ఫిలిం ప్రతినిధివర్గం

లోకసభలో సమాచార మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మే 16

పశ్చిమాశియా దేశాలకు ఒక ఫిలిం సుహృద్భావ వాణిజ్యప్రతినిధివర్గాన్ని పర్యటనకు పంపాలని ప్రభుత్వము ఆలోచిస్తున్నట్లు నేడు లోకసభలో సమాచారమంత్రి డా॥ బి. గోపాల రెడ్డి చెప్పారు.

ఫిలిం ఫెడరేషన్‌తో సంప్రదించి యీ ప్రతిపాదన అమలునకు ప్రయత్నిస్తున్నారట.

గోవాలోనిపోర్చుగీసు వారి పరటాయింపు

డిప్యూటీ మంత్రి జవాబుపై "సిగ్గు చేటు" అని శ్రీ కామత్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, మే 16

పోర్చుగీసు కాలనీలలోని భారతీయుల విడుదలకు పోర్చుగీసు డిటెన్యూల పరటాయింపునకు యేమీ సంబంధం లేదని నేడు లోకసభలో విదేశ వ్యవహారాల డిప్యూటీ మంత్రి శ్రీ దినేశ్ సింగ్ తెలిపారు.

అయితే భారతీయుల్ని పోర్చుగీసు ప్రభుత్వం నిర్బంధం నుండి విడుదల చేసినా చేయకపోయినా సరే పోర్చుగీసు డిటెన్యూల్ని పంపివేస్తున్నారా అన్న ప్రశ్న కాయన జవాబివ్వలేదు. ఈ జవాబు రాగానే శ్రీ కామత్ "సిగ్గు చేటు" అని వ్యాఖ్యానించారు.

గోవాలో నిర్బంధింపబడిన పోర్చుగీసు సైనికులకై భారత ప్రభుత్వానికి 30 లక్షలు ఖర్చయినట్లు శ్రీ దినేశ్ సింగ్ మరోప్రశ్నకుజవాబిస్తూఅన్నారు

మే 3 న ప్రారంభించి మే 15వరకు గోవాలో నిర్బంధింపబడిన 1605 పోర్చుగీసువారు కరాచీ ద్వారా పంపబడ్డారనీ వీరందరిని గోవా నుండి పంపించి వేయడానికి మరో పక్షంరోజులు పడుతుందనీ శ్రీ దినేశ్ సింగ్ చెప్పారు. వీరిని కరాచీ చేర్చేందుకు పోర్చుగల్ ప్రభుత్వమే విమానాన్ని యేర్పాటు చేసుకున్నదట. కరాచీరేవులో పోర్చుగీసువౌకలు నిలిచిఉంటాయి. వాటిలో వారు వెళ్లిపోతారు.

వరంగలు జైలులో ఖైదీ మరణం

వరంగల్, మే 16

వరంగలు జైలులో ఖైదీలపట్ల డాక్టరు అమానుషప్రవర్తనవలనమేలేదే తెల్లవారుజామున నాలుగు గంటలకు ఉద్దండుఅనే ఖైదీ (నం 8670 వయస్సు 21) మరణించినట్లు సింగరేణి కాలరీస్ వర్కర్ల యూనియన్ ప్రధానకార్యదర్శి ద్వారా తెలియవస్తున్నది.

ఈ ఖైదీ 5 తేదీ సాయంత్రము 4 గంటలకు దవాఖానాలో చేర్చుకోబడ్డాడట. ఉద్దండు ఖైదీలకు న్యాయం జరగాలని నిలబడి పోరాడేవాడనీ అతనికి ఊపిరిఆడక అవస్థపడుతున్నా డాక్టరు లెక్కచేయలేదనీ ఖైదీలలో అసంతృప్తినిచూపి డాక్టరు గత్యంతరంలేక ఆసుపత్రిలో చేర్చుకొన్నాడనీ రాత్రంతయు ఉద్దండు ప్రాణాపాయస్థితిలో వున్నప్పటికీ డాక్టరుకు ఎన్నిసార్లు కబురుపంపినా వచ్చి రోగిని పరీక్షించలేదనీ చివరకు జైలు సూపరింటెండెంటు స్వయంగా ఫోనుచేయగా డాక్టరు వచ్చేలోగా ఉద్దండు కళ్ళు మూశాడనీ తెలుపబడుతున్నది.

ఉద్దండు స్వగ్రామం మంటూరు. మధిర తాలూకా ఖమ్మంజిల్లా ఇతనితో మన్నవారిలో నక్రమమైనచికిత్స లేనికారణంగా ఒకతను జైలులో మరణించాడు. ఒకతను ఉరితీయబడ్డాడు. యింకా నల్గురుమాత్రమే యితని సహచరులు మిగిలిపోయారట. ఖైదీలందరు డాక్టరు యెడల బహిరంగ విచారణ జరిపి తగుచర్య తీసుకోవాలని కోరుతున్నారట.

ఇండోనీషియా దళాలతో పోరు

డచ్ నౌకాదళ సేనలు పంపబడినట్లు ప్రకటన

దిహేగ్, మే 16

నిన్న ఫాక్-ఫాక్ ప్రాంతములో దింపబడిన ఇండోనీషియా పారాట్రూప్ దళాలను ఎదుర్కొడానికి పంపబడిన డచ్ నౌకాదళ సైనికులు నేడు ఎదురుదాడి ప్రారంభించి ఇండోనీషియా పారాట్రూపర్లు ఎదురయిన చోట యుద్ధంచేస్తున్నట్లు డచ్ ప్రభుత్వము ప్రకటించింది.

ఈ డచ్ సేనలు గెరిల్లాయుద్ధంలో ఆరితేరినవారట.

20 మంది సాయుధ ఇండోనీషియనులుగల ఒక నౌకను కూడా డచ్చి దళాలు పట్టుకున్నాయని తెలుపబడినది.

విజ్ఞానాత్మ

శాసనసభ్యులఅనర్హతలు కొన్ని రాజ్యాంగ సూత్రాలు

అయ్యా!

మనరాజ్యాంగం 102 (1)(a), 191 (1)(a) సూత్రాల ప్రకారము కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలక్రింద "లాభదాయకమైన పదవులు" అనుభవించే వ్యక్తులు కేంద్ర రాష్ట్ర శాసన సభ్యులుగా వుండటానికి అనర్హులు.

కాని 102 (2), 191 (2)సూత్రాల సారాంశాన్ని బట్టి "మంత్రి పదవి" "లాభదాయకమయినపదవి" క్రిందకు రాదు అని ఒక మినహాయింపు క్లాజు పొందుపరచ బడింది.

రాజ్యాంగ రచయితలు ప్రభుత్వం క్రింద పనిచేసే ప్రతి వ్యక్తీ శాసన సభలకు సభ్యులుగా వుండటం అనర్హులని భావించి వుండవచ్చు అదీగాక జీతభత్యాలు పుచ్చుకొనే ప్రతి ప్రభుత్వ సేవకుడిని "లాభదాయకమైన పదవులు" అనుభవించే వ్యక్తులుగా జమకట్టి రాజ్యాంగ పండితులు వారందర్నీ అనర్హతవర్గంగా యెంచి వారికి శాసన సభా సభ్యత్వాన్ని అనుభవించుటకు అనర్హులుగా యెంచివుండవచ్చు. ఎందువల్లనంటే ప్రభుత్వ డిపార్టుమెంటుల్లో ధనార్జన, పబుకుబడి గలిగిన వ్యక్తులు ఎన్నికలలో పోటీ చేస్తే ఆ పదవులను వారు దుర్వినియోగం చేసి యితరసాధారణ అభ్యర్థుల హక్కులకు భిన్నముగా వారి అధికారాన్ని వినియోగించే అవకాశాలుకూడా లేకపోలేదు. తద్వారా యెన్నికలలో యెంతోఅవినీతి, అరాచకం ప్రబలడానికిఅవకాశాలున్నయ్. రాజ్యాంగ రచయితల ఈ సదుద్దేశ్యాలను యెవరూ శంకించే పని లేదు.

మరి అదే క్లాజుల క్రింద మంత్రిపదవులు "లాభదాయకమైన పదవులు" కాదు అని పొందు పరిచారు. అంటే మంత్రులు, మంత్రులుగానేవుండిమళ్ళీ యెన్నికలలో పోటీ చేయడానికి ఏమీ అభ్యంతరం లేదు. మరి రాజ్యాంగ కోవిదులు యింత ముఖ్యమైన సమస్య మీద అభిప్రాయం యెందువల్లమార్చుకోవాల్సి వచ్చిందో అర్థము కాదు. యీ మార్పు చాలా ఆశ్చర్యముగా వుంది. మరి పోటీ చేసే మంత్రులకు సాధారణ అభ్యర్థులకు యెన్నికలలో సమానఅవకాశాలున్నాయా? అసలు మంత్రులను రాజీనామా చేయించి పోటీచేయుమంటే ప్రజాస్వామ్యవర్ధకమానదనిపించుకొంటుందా? ప్రత్యేకంగా మంత్రులను మాత్రమే మినహాయించుడటం మంత్రి పదవులు "లాభదాయకమైన పదవులు" అని ముందుగానే గ్రహించి ఒక్క కలం పోటుతో ఉత్తరోత్తరా వారికి వచ్చే యిబ్బందులను కొలగించినట్లు కన్పిస్తుంది. మరి శాసన సభ్యులను అదే క్లాజు క్రింద మినహాయించకుండా వుండడానికిగలకారణా లేమిటో వారికే తెలియాలి. అంటే శాసన సభ్యులు కూడా జీత భత్యాలు తీసుకుంటున్నారు గదా? మరి వారిని మినహాయించకుండా వుండటములో వుద్దేశ్యం శాసన సభ్యత్వం "లాభదాయకమైన పదవి" అని నిర్ణయించేనా? అయితే మరి యెన్నికలలో శాసనసభ్యులను రాజీనామా చేయించకుండా యెన్నికలకు పోటీ పెడుతున్నారు గదా? యింకొక విషయము కూడా గమనించాలి. రాజ్యాంగ కోవిదులు బహుశా శాసనసభ్యత్వానికన్నా మంత్రిత్వం తక్కువ "లాభదాయకమైన పదవి" అని నిశ్చయించి 102 (2), 191 (2) సూత్రాల క్రింద మంత్రులకు ప్రత్యేక మినహాయింపు యివ్వడం జరిగిందా? మరి అందువల్ల ప్రతి శాసన సభ్యుడు మంత్రి గావాలనే ఉబలాటపడడంలో తప్పేమిటి?

ఈ విషయాలు చర్చనీయాంశాలు. రాజ్యాంగంలో ప్రజాస్వామ్యసూత్రాలను పొందు పరిచినట్లు కన్పించి అదే సూత్రాల క్రింద ప్రజల హక్కులకు భంగం కలిగించే అధిక అస్వాభావిక అభివృద్ధి నిరోధక క్లాజులను పొందుపరిస్తే రాజ్యాంగంలో ప్రజాస్వామ్యం వున్నదా అనే అనుమానానికి దారి తీస్తుంది గదా? పై పెచ్చు నేతిబీరకాయలో నెయ్యి యెంతవుందో మన ప్రజాస్వామ్యరాజ్యాంగములోకూడా ప్రజాస్వామ్యం అంతే వున్నదనుకోవాల్సి వస్తుంది. మరి యీ విషయాలు కూలంకషంగాఆలోచించి యీమినహాయింపులు ప్రజాస్వామ్యానికివిరుద్ధమో కాదో తేల్చుమని కేంద్ర ప్రభుత్వము సుప్రీంకోర్టుకు రిఫర్ చేస్తారా? సుప్రీంకోర్టుఈమినహాయింపులుప్రజాస్వామ్యం కాదు అంటే రాజ్యాంగ సవరణలు మంత్రులను, శాసన సభ్యులను ఎన్నికలకు ముందు రాజీనామా చేయించే మంచిపద్ధతిని యేర్పాటు చేసే ప్రయత్నం చేయగలరా?

ఇట్లు,
కొల్లి శివరామరెడ్డి
ఎడ్వొకేట్
కశెవరం, తెనాలి తాలూకా.

విజయవాడ బొంబాయి రైలుపెట్టె అవసరం

అయ్యా!

విజయవాడనుండి బొంబాయికి పోవు ప్రయాణీకుల సౌకర్యార్థమయి విజయవాడనుండి బొంబాయికి సరాసరి ఒక రైలుపెట్టెను తగిలించుటదాలా అవసరమనివిజయవాడ వర్తకసంఘము వారు, ప్రజాసీకము సుమారు 10 సంవత్సరములు అందోళనచేయగా రైల్వే అధికారులు 2 సంవత్సరముల క్రితము విజయవాడనుండి బొంబాయికి ప్రత్యేకం ఒక రైలుపెట్టెను తగిలిస్తూ వుండేవారు.

ఈపెట్టెను సుమారు 18 మాసముల వరకుతగిలించి తర్వాత ఆపుచేసివారు. ఇప్పుడు బొంబాయి పోవు ప్రయాణీకులు సికింద్రాబాద్ వెళ్ళి అచ్చటనుండి బొంబాయికి పోవలసి వున్నది. సికింద్రాబాద్ స్టేషన్‌లో బొంబాయికిపోవు పెట్టెలో శవ తరగతిలో యెక్కుటకు చాలా యిబ్బంది పడవలసి వస్తోంది.

కాబట్టి రైల్వే అధికారులు యీ విషయమును గమనించి విజయవాడ నుండి బొంబాయికి సరాసరి పెట్టెను యేర్పాటు చేసి దానిని గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌తో హైదరాబాదు పోవు పెట్టెలకు జత చేసి పంపినచో మరురోజు వుదయము సికింద్రాబాద్‌నుండి బొంబాయికి పోవు బండికి యీ పెట్టె తగిలించుటకు వీలగును. రైల్వేఅధికారులు యీ కోర్కె అమలు పరచ గలరని విశ్వసించుచున్నాను.

ఇట్లు,
జి. కోటయ్య.

పగురు నాగవిద్రోహుల పట్టుబడి

నిర్బంధంనుండి తప్పించుకుంటుండగా ఒకడు హతం

ఇంఫాల్, మే 16

ఉక్రుల్‌కు 20 మైళ్ళ దూరానగల కొంగై ప్రాంతంలో నాగ విద్రోహులకై ప్రభుత్వ దళాలు గాలిస్తున్న సందర్భముగా మొన్న 5

మీ బట్టలను చూచి గర్వపడండి

వాటిని డెట్‌తో ఉతకండి

- డెట్‌తో ఉతికిన బట్టలు ప్రకాశవంతముగా నుండును. డెట్‌లోగల మరికిని వదలే ప్రత్యేక ద్రవ్యములు మీ బట్టలకు క్రొత్తదనమిచ్చి నుండు ప్రకాశవంతమును చేకూర్చును.
- డెట్‌తో ఉతికిన అతి తెల్లగానుండును. డెట్ సంపూర్ణముగా మురికి వదలే పొడరు. మీరు డెట్‌తో ఉతికిన బట్టలకు ప్రత్యేకముగా నీలి పెట్ట నవసరములేదు. తెలుపువస్త్రములకు అధికముగా మరేమియూ వాడనవలసిన లేదు. ఎందుచేతననగా డెట్‌లో ఆర్టికల్ బ్రైటనరీ కలదు.
- డెట్‌తో ఉతికినవనగా ఆధునిక పద్ధతిలో ఉతుకబడిన బట్టలన్నమాట. ఉప్పునీరు మరియు మందినీటిలో కూడా డెట్ శక్తివంతముగా పనిచేయును. అది సమృద్ధియగు నురుగు నిచ్చును. డెట్ అన్నిరకములైన దుస్తులకు—మాలు, సిల్కు, రేయాన్, ఉన్ని—తెలుపు లేక రంగులు నుంచిది.

డెట్ అతి తెల్లగాను, అతి కాంతిగాను ఉతుకును!

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లి., బొంబాయి

Shipi S.O.M. 21 Tel

బార్గెయిన్ ఆఫర్: 37 న. పై. ఆఫ్

డెట్ మీడియం డబుల్ ప్యాక్‌కు

ప్యాకు పూర్తి శాకమును పేత్వరపడండి!

టెండర్ నోటీసు

మా కార్యాలయములో లభించే స్పెసిఫికేషనుల ప్రకారం పదు వేల టన్నుల వంటచెఱకు సప్లయి ప్రభుత్వ వేలములలో అడవుల కోప్స్ పొందియున్నట్టి ఫారెస్టు కంట్రాక్టర్లనుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నది. టెండర్లు మేనేజింగ్ డైరెక్టర్ నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్ పోస్టు బాక్స్ నెం-1. ఖైరతాబాద్ ఫతేమైదాన్‌రోడ్ హైద్రాబాద్. ఆంధ్రప్రదేశ్ అడ్రసుకు కోరబడు డిపాజిట్ పైకం రు. 5000/- నగదు లేక మా నిబంధనలు, షరతుల ప్రకారం. "గుడ్ ఫర్ పేమెంట్" అని నర్టిఫైచేసిన చెక్కుల జతపరచి టెండర్లను 25-5-1962 లోపున అందునట్లు పంపవలెను.

రేట్లు:- రేటు ఎఫ్. ఒ. ఆర్. షక్కర్‌నగర్, సెంట్రల్ రైల్వే ప్రకారం వుండవలెను.

డెలివరీ:- 1962 జులై ఆఖరు వరకు 8500 టన్నులు అందజేయవలెను. మిగతా దానిని 1962 ఆగస్టు నెలనుండి ప్రారంభించి ప్రతి మాసము 700 టన్నుల చొప్పున డెలివరీ చేయవలెను.

ఫతేమైదాన్‌రోడ్, హైద్రాబాద్-(ఆంధ్ర) } పర్చేజ్ ఆఫీసర్

నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్.



హైదరాబాదు-ఎ

405.4 మీ (740 కిలోసై)

మే 18 శుక్రవారం

ఉ: 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని: లక్ష్మీనరసింహాస్తోత్రం, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 గాంధీమార్గము, 7-30 వి-ఎస్-లక్ష్మి:గోటువాద్యం. 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ, 8-45 ప్రసారసమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 స్త్రీ సంసార్, 1-30 రవిశంకర్:సితార్, అలీఅక్బర్ ఖాన్: సరోద్, 1-50 తె-వా, 2-00 హైదరాబాదు బి వలె, 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాదు బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 మరాఠీ కథలు, 7-00 తె-వా, 7-15 గాంధీపథ్ (ఉర్ దూ), 7-30 కర్ణాటక సంగీత కచేరి, 8-55 నేటి పార్లమెంటు కార్యకలాపాల సమీక్ష, 9-00 ఆం-వా. 9-15 ఉ-వా, 9-30 కోటి గుండెల చిలుపు నాటిక రచన: సత్యం శంకరం మంచి, 9-45 గజరా నాటిక(హిందీ) రచన: యు.సి మధూకర్, 10-15 వి.వి. త్రిఖండే:ఖయాల్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాదు ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49 02మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాదు ఎవలె, 8-46 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ: 12-30 హైదరాబాదు ఎవలె. 1-00 గానసుధ, 1-30 హైద్రాబాద్ ఎ వలె. 2-00 పి.ఎస్. లక్ష్మి: గోటువాద్యం 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాదు ఎ వలె, 6-15గ్రామస్థులకార్యక్రమము, 7-00 తె-వా, 7-15గ్రామస్థులకార్యక్రమం, 7-30 హైదరాబాదు ఎ వలె, 9-00 ఆం-వా, 9-15 పుష్పగుచ్ఛము: వాద్య చిత్రము- సమర్పణ: నిలయ విద్వాంసులు, 9-30 హైదరాబాదు ఎ వలె, 9-45 రాగం, తానం, పల్లవి: కె-ఆర్- కేదార నాథన్, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 శుభోదయము. 6-35 భక్తిరంజని, 6-55 ప్రసార విశేషాలు. 7-00 తె-వా, 7-15 గాంధీమార్గము, 7-30 హైద్రాబాద్ వలె, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికులకార్యక్రమం పరోపకారం కథానిక రచన: ఎస్ వి. విఠల్, ఫిల్మ్‌సంగీతం, కబుర్లు, 1-00 కె. అక్కాజీరావు:వీణ, 1-30 గోష్ఠి గానం, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థులకార్యక్రమం, గ్రామ లక్ష్మి స్త్రీలకార్యక్రమము, పదండి చూద్దాం యాదగిరిగుట్ట- భక్తిగేయాలు,రంగుల రాట్నం- పిల్లల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, గాంధీసుభాషితాలు, చేయంగల విన్న పాలు, 7-30 సంగీత కచేరి, 9-00 ఆం-వా, 9-15 వయొలిన్ పై రాగప్రసారం, 9-30 నాటిక, 9-45 కె. అక్కాజీ రావు: వీణ, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

నిజామాబాదు జిల్లా రజకజన మహాసభ

బీద రజకులకు గృహవసతికయి అభ్యర్థన

(మా ప్రత్యేక ప్రతినిధి)

నిజామాబాద్, మే 16

వెనుకబడ్డ జాతులను అభివృద్ధి స్థాయికి తీసుకరావడానికి ప్రభుత్వము తగుశ్రద్ధ వహించు చున్నదనీ, నేడు భారతదేశములో 85 శాతము వెనుకబడ్డజాతులకు చెందినవారనీ యీనెల 13వతేది నిజామాబాద్‌లో జరిగిన జిల్లా రజకజన మహాసభను ప్రారంభిస్తూ లఘుపరిశ్రమల మంత్రి డా: ఎం. ఎస్- లక్ష్మీనరసయ్య వెల్లడించారు.

పిల్లలను బాగుగా చదివించవలయునని ఆయనకోరారు. పురాతనశాలములోని ఆచారముల ప్రకారముకులాలు ఏర్పడినవేగాని అవి శాశ్వతముకావని ఆయన పేర్కొన్నారు.

వెనకబడ్డ జాతులకు ప్రభుత్వము విద్యనభ్యసించుటకు స్కాలర్ షిప్పులు ఉద్యోగులలో రిజర్వేషన్ ఏర్పరచినదనీ ముందు తరగతికి చెందిన జాతుల వాళ్ళు వెనకబడ్డవారికి తగు విధముల తోడ్పడవలయుననీ మంత్రి చెప్పారు.

ప్రభుత్వము, ప్రజలుకలిసి సమస్యలను తీర్చుకొనవలయుననీ, జిల్లా పరిషత్తు అధ్యక్షుడుగా ఉన్న రోజులలో వెనకబడ్డజాతుల అభివృద్ధి కృషికి సహాయపడినారనీ అన్నారు.

వెనకబడ్డ జాతులకిచ్చిన రక్షణలను కాపాడగలనని ఆయన హామీనిచ్చారు.

శ్రీ పోతుమూడి ముసలయ్య మాట్లాడుతూ రజకజనసంఘం 1912 లో స్థాపించబడినదనీ, ఎట్టి రాజకీయ పార్టీలకు సంబంధము లేదనీ గాంధి సిద్ధాంతాలనే యీ సంఘం స్వీకరించినదనీ తెలిపారు. మూడో ప్రణాళిక లో ధోభీఘాట్లు నిర్మాణము కాగలవని ప్రభుత్వము సూచించినదని ఆయన పేర్కొన్నారు. టెక్నికల్ వాషింగ్ స్కూళ్ళను యేర్పాటుచేయవలయుననీ, బీదరజకులకు ఇండ్లు కట్టించవలయుననీ ఆయన కోరారు.

జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ చౌటుపల్లి హన్మంతరెడ్డి మాట్లాడుతు వృత్తులమీద బట్టి జాతులు ఏర్పడినవనీ హిందూమతములో వందల కొలది కులాలు ఉన్నాయనీ, కొన్నిసంవత్సరములలో భేదభావములు సమసిపోగలవనీ తెలిపారు శ్రీరాములు తొలగల నాయకులు ఉపన్యసించారు. మహాసభకు అధ్యక్షతవహించిన శ్రీ కె. వి. గంగాధర్ (మున్సిపాల్టీ అధ్యక్షులు) మాట్లాడుతు రజకజన మహాసభ మొదటిసారి జరుగుచున్నదనీ రజకులు చాల వెనకబడినారనీ వెనకబడ్డజాతులకు ప్రభుత్వము తగురక్షణలను కలిగిస్తున్నదనీ చెప్పారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ డి. హన్మంతరావు మంత్రికి సన్మాన పత్రము సమర్పించారు. సంఘ కార్యదర్శి శ్రీ లింగం కృతజ్ఞతలు తెలిపారు.

ఎల్లారెడ్డిలో ఆటలపోటీలు

(మా విలేఖరి)

నిజామాబాద్, మే16

లింగంపేట పంచాయత్ కమిటి అధ్యక్షుల ఆధ్వర్యములో యీ నెల 11నుంచి 13 తేదీలలో ఎల్లారెడ్డియువజన రిక్రియేషన్ క్లబ్ ఆటల పోటీలు జరుపబడినాయి. యం. యల్. ఏ. శ్రీ వెంకటరామిరెడ్డి సమితి అధ్యక్షులు శ్రీ కేశవరెడ్డి శ్రీ రామచంద్రారెడ్డి ప్రోత్సాహంతో టోర్నమెంటు విజయవంతముగా జరిగినది. ఈనెల13వతేదీన శామారెడ్డి డివిజనల్ ఆఫీసర్ వసీఅహమ్మద్ బహుమతులు యిచ్చారు. మున్సిపాలిటీఆఫీసర్ శ్రీ పాచ్. బి. యస్. కుమార్ నివేదిక సమర్పించారు. ఈ టోర్నమెంటులో శామారెడ్డి టీములుకూడ పాల్గొనినాయి.

...—

ముందు అనుమతి లేకుండా గవర్నర్‌ను కలిసే అవకాశం

రాష్ట్రపతి నిర్ణయించు రీతిని ఏర్పడాలని ఒక సూచన

హైదరాబాదు, మే 16

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్‌వలె ఆంధ్రప్రదేశ్ గవర్నరు కూడా ముందు అనుమతి లేకుండానే తనను పౌరులెవ్వరయినా కలిసేందుకు వీలుగా కొన్ని దినాల్ని కేటాయించాలని కోరుతూ బొగ్గుల కుంటలోని వినోబా రాత్రి పాఠశాల హరిజన యువజన సంఘ కార్యవర్గము తీర్మానించింది.

సమావేశానికి శ్రీ ఎం. ఎస్. నరసింహ అధ్యక్షత వహించారు.

డా॥ రాధాకృష్ణ రాష్ట్రపతిగా ఎన్నికయినందుకు, ఆయన తన కెలసరి వేతనాన్ని చాలాభాగం తగ్గించుకున్నందుకు అభినందిస్తూ కూడా తీర్మానించారు.

జనార్దన హరిజన మండలి కార్యదర్శి శ్రీ డి. తులసీదాస్ ధన్యవాదాలర్పించారు.

తటస్థస్వతంతలావోస్ నిర్మాణావశ్యకత

అమెరికా విదేశాంగ మంత్రితో చర్చల అనంతరం రష్యా రాయబారి ప్రకటన

వాషింగ్‌టన్, మే 16

తటస్థ, స్వతంత్ర లావోస్ నిర్మాణావశ్యకతపై వియెన్నా చర్చల్లో రష్యా ప్రధాని నికిటా క్రుశ్చేవ్. అమెరికా అధ్యక్షుడు కెనెడీలు అంగీకరించిన అంశం అమల్లో పెట్టవలసిన అవసరం ఉన్నదని రష్యా కాపిస్తున్నట్లు రష్యా రాయబారి డొబ్రినిన్ ఇక్కడ నిన్న ప్రకటించాడు.

డొబ్రినిన్ నిన్న అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్‌ను కలిసి 40నిమిషాలపాటు లావోస్ సమస్యను గురించి చర్చించాడు.

థాయిలాండుకు అమెరికా వౌళాదళ సైనికుల్ని పంపడానికి కెనెడీ తీసుకున్న నిర్ణయంపై వ్యాఖ్యానిస్తూ డొబ్రినిన్ "సాధారణంగా సేనల్ని పంపడంద్వారా పరిస్థితి పరిష్కారానికి దారిదొరకదు" అన్నాడు.

డొబ్రినిన్ నిన్న హారిమన్‌తో కూడా చర్చలు జరిపాడు.

లావోస్‌లో యుద్ధవిరమణకు రష్యా తన పరపతిని వినియోగిస్తుందా అన్న ప్రశ్నకాయన ఇదమిత్థమైన జవాబేమీ ఇవ్వలేదు. హారిమన్, రస్క్‌తో తన చర్చల్ని గురించి డొబ్రినిన్ ఏమి చెప్పనిరాకరించాడు కూడా.

కెనడా అభిప్రాయం

లావోస్‌లో ప్రస్తుత క్లిష్టపరిస్థితికి కారణంగా లావోస్ దక్షిణపక్ష ప్రభుత్వమేనని కావున సేనల్ని పంపాల్సిందిగా కోరినప్పటికి కెనడా అంగీకరించలేదనీ కెనడా విదేశాంగ మంత్రి హోవర్డు గ్రీన్ ఒక ప్రకటన చేశాడు.

సౌవన్న ఫౌమా ప్రకటన

తటస్థవాద నాయకుడు ప్రిన్స్ సౌవన్న ఫౌమా నిన్న ప్యారిస్‌లో ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో పేర్కొంటూ లావోస్‌లో తీవ్రయుద్ధం చెలరేగదనే భావిస్తున్నాననీ ఒకవేళ లావోస్ తీవ్రయుద్ధరంగమైతే మరో కొరియాగా మారుతుందనీ అన్నాడు.

థాయిలాండులో అమెరికా సేనల ప్రవేశాన్ని గురించి వ్యాఖ్యానిస్తూ సౌవన్న ఫౌమా అది జాగ్రత్తా చర్యనీ థాయిలాండు సీటో సభ్యరాజ్యమనీ తెలిపాడు.

ఏమైనా లావోస్ ప్రజలే తమ భవిష్యత్తు తెల్సుకోవాలనీ లావోస్ సమస్య రూపంగా అంతర్జాతీయ కల్లోలమే ఏర్పడితే లావోస్ సర్వనాశనమౌతుందనీ ప్రిన్స్ సౌవన్నఫౌమా అన్నాడు.

తాను లావోస్‌కు తిరిగి వెళ్ళగానే లావోస్ ప్రధాని ప్రిన్స్ బోన్‌ోంను, రక్షణ మంత్రి ఫౌమిసోసవాన్‌ను కలువదలచడంలేదని కూడా తెలిపాడు. ఇంతకు మునుపు బోన్‌ోంతో చర్చలకు సౌవన్నఫౌమా అంగీకారం తెలిపినట్లు ఒక వార్త ప్రకటింపబడి ఉండెను

—

అనాజిపురం పంచాయతీ కమిటీ వ్యవహారాలు

ప్రభుత్వం తగుచర్య తీసుకోవాలని సబ్ కమిటీ విజ్ఞప్తి

అనాజిపురం, మే 16

అనాజిపురం గ్రామ పంచాయతీ సబ్‌కమిటీ వారు ఇలావ్రాస్తున్నారు:

"అనాజిపురంగ్రామపంచాయతీ సక్రమంగా పనిచేయక సభ్యులకు యే విషయములు తెలియకుండగనే అవకతవకలు జరుగుచున్నవి పంచాయతీ సొమ్ము దుర్వినియోగము అగుచున్నట్లు తెలియుచున్నది ఈ పంచాయతికి ఒక సబ్ కమిటీ కూడఉన్నది- సబ్ కమిటీ సభ్యులు పంచాయతిలో జరుగుచున్న 88 అక్రమ పనులకు జవాబుఇవ్వుమని సర్ పంచునుకోరగా జవాబు ఇచ్చుటకుగానుమూడుపర్యాయములు సమయము కోరిరి. యిది పంచాయతి మినిట్సు బుక్‌లో కూడ వ్రాత మూలకముగా ఉన్నది. చివరి సారికోరగా జవాబు ఇవ్వనని తెలిపివారు- తర్వాత మీ ఇష్టము వచ్చిన చర్య తీసుకొమ్మని సబ్ కమిటీకి తెలిపిరి. ఈ పంచాయతిలో జరుగుచున్న సాధక బాధకాలను తొలగించి సక్రమంగా నడుచుటకుగాను పై అధికారులు తగుశ్రద్ధతో తక్షణచర్యతీసుకోగలరని ప్రార్థన".

—

అల్జీరియాలో మరో 67 మంది మృతి

అల్జీర్స్, మే 16

అల్జీరియా అంతటా నిన్న కనీసం 67 మంది చనిపోయారు. 40 మంది గాయపడ్డారని సైనిక వర్గాలు తెలిపాయి. చనిపోయినవారిలో 61మంది ముస్లిములు.

రైలులో చోరీ ప్రయత్నం

ఈశాన్య సరిహద్దు రైల్వేలో నల్గురి పట్టుబడి

కలకత్తా, మే 16

ఈశాన్యసరిహద్దురైల్వేలో దిన్హటా, ఫలిమారీ స్టేషన్‌లమధ్య (కూచ్‌బిహార్ జిల్లా) నిన్న ఉదయం నల్గురు వ్యక్తులు రైలులో చొరబడి ఒక రైల్వే క్లర్కుతోసహా 5 గురు ప్రయాణికులపైదాడి చేశారు. వారివద్ద ఇనుప చువ్వలు, చురకత్తులు ఉన్నాయి

రైల్వేగుమాస్తా వద్దగల పర్సును వాళ్ళు స్వాధీనపరుచుకున్నారు. దానిలో రు. 108 ఉన్నాయి. యితర ప్రయాణీకుల సామాన్లుకూడా కొన్ని వాళ్ళు దోచుకున్నారు.

వాళ్ళుఅలారంచైన్ లాగి రైలాగిపోగానేదిగి పారిపోయారు. కానిప్రయాణీకులు కొందరు వెంటబడి వారినిపట్టుకొని పోలీసులకు అప్పగించారు. ముగ్గురుప్రయాణీకులు గాయపడ్డారు.

.....

పశ్చిమ ఇరియన్ ఉత్తరతీరంలో యుద్ధం

డచ్చి నౌకాదళ సైనికులు గాయపడ్డారని ఇండోనీషియా ప్రకటన

జకార్తా, మే 16

ఇండోనీషియా గెరిల్లాలకు, డచ్చి సేనలకుమధ్య పశ్చిమ ఇరియన్ ఉత్తర తీరంలో యుద్ధం ప్రారంభమయినట్లు ఇండోనీషియా పశ్చిమ ఇరియన్ ప్రాంత సేనా విభాగం ప్రకటించింది

డచ్చి నౌకాదళానికి చెందిన కొందరు సైనికులు గాయపడ్డారట.

మనోక్వారీ జనుచోట ఈ యుద్ధం జరుగుతున్నదట.

—...

8200 వాచీల పట్టుబడి

బొంబాయిలో దొంగ వ్యాపారం

బొంబాయి, మే 16

బొంబాయిలోని వార్డెన్‌రోడ్‌లోని ఒక ఇంటినుండి బయటికి వచ్చిన ఒక కారులోనుండి 8200 కిష్టువాచీలు స్వాధీనపరుచుకోబడ్డాయి. వాటివిలువ రు. 63258లు ఉండగందని అంచనా వేశారు. బొంబాయిలో దొంగవ్యాపారానికి తేబడిన వాచీలు ఇన్ని ఒక్కసారి పట్టుపడడం ఇదేప్రథమం.

ఈ వాచీలన్నీ 5 ఉక్కుపెట్టెల్లో పెట్టి వాటిని గోతాల్లో కుట్టివేశారు. ఆ గోతాలు తడిగా ఉన్నాయి దాని వల్ల అప్పుడే యీ వాచీలను చిన్న వాటు బోటులో సముద్రము నుండి చేరవేశారని భావించబడింది.

—...

సింగరేణి గనులలో బొగ్గు ఉత్పత్తి పెరుగుదల

కొత్తగూడెం, మే 16

సింగరేణి కాలరీ గనులలో గత నెలలో 2,37,480 టన్నుల బొగ్గు ఉత్పత్తి అయినది నిరుడు ఇదే నెలలో 2,05 079 టన్నుల బొగ్గుఉత్పత్తిచేయబడినది.

1962 ఏప్రిల్‌తో అంతమయిన సంవత్సరంలో 9,44,627 టన్నుల బొగ్గు ఉత్పత్తి అయినది ఈ సంవత్సరంలో యిప్పటికి 8 57,185 టన్నుల బొగ్గు తయారయినది.

—...

కూచ్ బిహార్ గ్రామాలలో కలహాలు

ముగ్గురి మరణం, 50 మంది అరెస్టు

కూచ్, బిహార్, మే 16

కూచ్‌బిహార్ జిల్లా కుగ్రామాలలో గత రెండు దినాలుగా గ్రామస్థుల్లోని ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణల్లో ముగ్గురు చనిపోయారు, 21 మంది గాయపడ్డారు.

గృహ దహనాలు కూడా సంభవించాయి. పోలీసులు 50 మందిని అరెస్టు చేశారు.

—...

ఆర్ టి.సి. సమస్యల్ని పరిశీలించేందుకు రాష్ట్రరవాణాఅధికారుల రెండుదినాల సమావేశం జూన్ 11, 12 తేదీలలో జరుగుతుంది, రవాణా మంత్రి శ్రీ గురుమూర్తి ప్రారంభిస్తారు. హోం కార్యదర్శి శ్రీ ఐ. రామచంద్రరావు అధ్యక్షత వహిస్తారు,

వినోదము, విమర్శ, రంగులు

అన్నీ కలలో అపూర్వ హిందీ చిత్రం!

నేడే చూడండి! మళ్ళీ చూస్తారు.

ఎస్. డి. నారంగ్స్

బాంబై-కా-చోర్

(8 రీళ్ళు గేవాకలర్‌లో)

దర్శకుడు: ఎస్. డి. నారంగ్

సంగీతం: రవి

* కిషోర్‌కుమార్, హెలెన్, మాలాసిన్హా, నటించినది.

మీ అభిమాన ఎయిర్ కండిషన్డు థియేటర్లలో నడచుచున్నది.

నవరంగ్ హైదరాబాదు — ప్యారడైజ్ సికింద్రాబాదు

నేడు 3 ఆటలు: 3-15, 6-30, 9-45.

శ్రీరాజరాజేశ్వరి (వరంగల్లు)లోకూడా

—మూవీస్ రిలీజ్

4వ సంయుక్త వారం

చలనచిత్రరంగంలో ప్రఖ్యాతిగాంచిన ఉత్తమ చిత్రం

తా: ఎస్. టి. రామారావు, దేవిక, ఎస్. వి. రంగారావు, కన్నాంబ. వాగయ్య, బాలకృష్ణ, పద్మనాభం, రాజశ్రీ మీనాకుమారి.

సాగర్ హైదరాబాద్ — మినర్వా సికింద్రాబాద్ — లక్ష్మి వరంగల్

ఆటలు: 2-30, 6-00, 9-30. ఆటలు: 6-00, 9-30.

తదుపరి మార్పు: సుందర్ - ఖమ్మం మెట్. మోహన్ - నిజామాబాద్. రాజశ్రీ పిక్చర్స్ విడుదల.

6వ సంయుక్త వారం

జాబూ మూవీస్ వారి:

మంచి మనసులు

తా: నాగేశ్వరరావు, సావిత్రి, యస్. వి రంగారావు, జానకి, వాసంతి, రమణారెడ్డి, సూర్యకాంతం, గుమ్మడి.

నిర్మాత:- సి. సుందరం.

దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు,

కమల్ హైద్రాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్ — శ్రీనివాస్ వరంగల్.

ఆటలు: 2-30, 6-00, 9-30.

తదుపరి మార్పు: అశోక్- నిజామాబాద్.

శ్రీ ఫిల్మ్స్ విడుదల.

10వ సంయుక్త వారం:

బి. ఎ. ఎస్. ప్రొడక్షన్స్:

భీష్మ

తా: ఎన్. టి. రామారావు, అంజలీదేవి. గుమ్మడి, రేలంగి, కాంతారావు హార్ వాత్ ప్రభాకర్ రెడ్డి, జి. వరలక్ష్మి.

అశోక్- హైద్రాబాద్

ఆటలు: 2-30, 6-0, 9-30.

మనోహర్-సికింద్రాబాద్ — మార్కండేయ- వరంగల్

ఆటలు: 6-00 9-30

—పూర్ణా పిక్చర్స్ రిలీజ్.

టెండర్ నోటీసు

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, విజయవాడ - డోర్నకల్ డబ్లింగ్ డోర్నకల్, సెంట్రల్ రైల్వే వారు దిగువ నుదాహరించిన పనులకు 7-6-62 మధ్యాహ్నం 15-00 గం. వరకు సీల్డు టెండర్లు కోరుచున్నారు.

క్రమ సంఖ్య	పని పేరు	ప్రదేశము	పరిమాణం	మొత్తం ఖరీదు	డిపాజిట్ పైకం
1	2	3	4	5	6
1.	లెడ్ మరియు లిఫ్ట్ 2" గేజితో రాయల్టీ రుసుము కలుపుకొని చేతి లేక మిషన్ విరిగిన హార్డ్ స్టోన్ బ్యాలెస్ట్‌ను ఇంజనీయర్ సూచన ప్రకారం రైల్వే గ్రౌండ్‌వద్ద సప్లయిచేసి, కుప్పవేయుట.	కొండపల్లి	5 లక్షలు	1,32,000/-	3,300/-
2.	,,	,, ఎర్రుపాలెం	,,	,,	,,

షెడ్యూలు కలిగియున్న టెండర్ ఫారమును ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్, విజయవాడ - డోర్నకల్ డబ్లింగ్, డోర్నకల్, సెంట్రల్ రైల్వే వారినుండి సెట్టుకు రు. 2/- ప్రతివనికి విడిగా చెల్లించిన 1-6-62 వరకు పోస్టుద్వారాను మరియు 5-6-62 వరకు వ్యక్తిగతముగాను పొందవచ్చును.

ప్రభుత్వ భూముల్లో వ్యవసాయ క్షేత్రాల ఏర్పాటు

జాతీయ సహకార వ్యవసాయ సలహా సంఘం సిఫార్సు

హైదరాబాదు, మే 16

వ్యవసాయ యోగ్యతగల ప్రభుత్వ భూములను ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రములుప్రారంభించుటకు ఉపయోగించాలని యీ వ్యవసాయ క్షేత్రములకు వినియోగించి తర్వాత మిగులు భూములను సహకార సంయుక్త వ్యవసాయ క్షేత్రముల కొరకు కేటాయించాలని జాతీయ సహకార వ్యవసాయ క్షేత్రముల సలహా సంఘం సిఫార్సు చేసింది కేంద్రప్రభుత్వ ఆదేశాను సారముగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో సహకార వ్యవసాయ క్షేత్రాలు యేర్పాటు చేయుటకై సహకార వ్యవసాయ క్షేత్రాల సలహా సంఘం నెలకొల్పిందని తెలుస్తున్నది. రాష్ట్రములో ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలకునంబంధించిన 8 ఫైలట్ ప్రాజెక్టులు యేర్పాటుచేయుటకై ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకొన్నది. ఈ మూడు ప్రాజెక్టులలో 2 ఆంధ్ర జిల్లాలకు మిగతాఒకటి తెలంగాణా జిల్లాలకు కేటాయించబడినవి. ఈ సమయంలోనే ఆంధ్ర-తెలంగాణా ప్రాంతాలకుచెందిన వివిధ జిల్లాలలో సహకార వ్యవసాయ క్షేత్రాలను ప్రవేశపెట్టుటకై రెండు సొసైటీలు యేర్పాటు చేయుటకు ప్రభుత్వం సంకల్పించింది. అదనపు పంట పండే 50 యకరాల వల్లపుభూమిగాని వంద యకరాలు మెట్ట భూమిగాని ప్రతిసొసైటీకి కేటాయించుట జరుగుతుంది. ఆ సొసైటీలో 20మంది సభ్యులుగా వుంటారు.

నేషనల్ అడ్వైజరీ బోర్డు సభ్యులు యిటీవల ఢిల్లీలో సమావేశమై వ్యవసాయ క్షేత్రాలు నెలకొల్పే విషయములో సాధించినఅభివృద్ధిని సమీక్షించి యీసందర్భంలో చేసుకొన్న అంచనాలకు చేరలేదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తూ వివిధరాష్ట్రాలలో పైలట్ ప్రాజెక్టులు అమలుజరుగుతున్నా ఆశించిన లక్ష్యాలు వెరవేరకపోవడానికి గ్రామీణ ప్రాంతాలు సాంఘికంగా వెనుకబడి వుండటమే కారణముగా పేర్కొన్నారు. ఈప్రాజెక్టులు నెమ్మదిగా అమలు జరుగుతున్నట్లు బోర్డు సభ్యులు సమావేశంలో వెల్లడించారు. సహకార వ్యవసాయ క్షేత్రాలకు సంబంధించిన సొసైటీలకు స్వల్పకాలిక ఋణ సౌకర్యం సెంట్రల్ బ్యాంకు ద్వారాగాని, గ్రామీణసర్వీసు కోఆపరేటివ్ సంస్థద్వారా గాని కల్పించుటకు సమావేశంలో నిశ్చయించబడినది.

ఆంధ్రప్రదేశ్‌లో సహకార వ్యవసాయక్షేత్రాల ప్రాబల్యము పెంచుటకు గ్రామాల ఆర్థికస్థితులను మెరుగుపరచుటకై పంచవర్ష ప్రణాళికల ద్వారా వ్యవసాయ క్షేత్రాలు నెలకొల్పుటకు రాష్ట్రప్రభుత్వం నిశ్చయించింది.

తాజ్ సంఘ వార్షికోత్సవం

పురుషోత్తమపట్నం, మే 16

నరసరావుపేట తాలూకా పురుషోత్తమ పట్నంలో తాజ్ సంఘం వార్షిక వార్షికోత్సవం గత 18 వ తేదిన శ్రీ టి. ప్రసాదరావు [హెడ్ మాష్టరు బేసిక్ ట్రైనింగు స్కూలు] అధ్యక్షతన జరిగింది. ఉదయం శ్రీ టి. సూర్యారావు జాతీయ పతాకాన్ని స్థాపించిరి.

రాత్రి జరిగిన సభలో శ్రీ జాస్తి వేంకట నరసయ్య నేటి దేశస్థితులను గురించిఉపన్యసించిరి. నిరక్షరాస్యతను నిర్మూలించుటయే నేడాయన ప్రధాన కర్తవ్యమనిరి. శ్రీ గుంటూరు వేంకటేశ్వరరావు జనాబ్ సయ్యద్ మహబూబ్ విద్యాలాభములను గూర్చి మాట్లాడిరి. అధ్యక్షులు ప్రసాదరావు గారు నేటి సంఘములో మతభేదములు, కుల భేదములు లేకుండ అందరు దేశాభ్యుదయమునకు కృషిచేయవలయుననియు తాజ్ సంఘం చేయుచున్న కార్యక్రమము ప్రశంసనీయమని ఉపన్యసించిరి.

మహమ్మద్ అబ్దుల్ సత్తార్ కార్యదర్శి నివేదిక చదివిరి. మూడురోజులు జిల్లా ఆటల పోటీలలో ప్రాణాలు కోల్పోయిన అబ్దుల్ ఖాదరు స్మారక ఆటల పోటీలో గెలుపొందిన వారికి డాక్టర్ ఆర్. విశ్వనాథంబహుమతులు పంచిపెట్టిరి.

లోయర్ గ్రేడ్ స్టాఫ్ నర్సుల సమస్యలు

గ్రేడ్ పెంపునకు, ఉద్యోగాలు ఖాయపరచుటకు విధించిన షరతుల రద్దుకు అభ్యర్థన

నిజామాబాదు, మే 16

రాష్ట్ర వైద్యశాఖ డైరెక్టర్ జిల్లా వైద్యశాఖాధికారులకు ప్రభుత్వ ఆస్పత్రుల సూపరింటెండెంట్లకు గత నెల10న ఒక సర్క్యులర్ పంపారు. జిల్లా వైద్యాధికారుల వద్దను ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ల వద్దను పని చేయు లోయర్ గ్రేడ్ నర్సులు హెచ్. ఎస్సి పరీక్షగాని ఎస్.ఎస్. ఎల్.సి పరీక్షలోగాని ఉత్తీర్ణులైవుంటే ఒక సంవత్సరం నర్సింగ్ వృత్తిలో శిక్షణపొందిన మీరట వారు హాయ్యర్ గ్రేడ్ నర్సులుగా గుర్తించబడతారని యీ విద్యార్హతలు లేని నర్సులను మంత్రసానులుగా నియమించటమో లేక మరో చోట ఉపాధి కల్పించటమో జరగాలని వైద్యశాఖ డైరెక్టర్ తమ సర్క్యులర్ లో సూచించారు.

వైద్యశాఖ డైరెక్టర్ పంపిన సర్క్యులర్ లో నర్సుల విద్యార్హతలను గురించి పేర్కొన్న షరతులు తెలుగు బోధనాభాషలో శిక్షణపొందిన నర్సులకు అన్యాయంజరిగే అవకాశమున్నదని తెలుస్తున్నది. ఈ నర్సులకు హాయ్యర్ గ్రేడ్ నర్సులకు నిర్ణయించిన ఉద్యోగవిధులు శిక్షణ మొదలైనవి ఒకమాదిరిగావున్నా వారి జీతాల స్కేళ్లుమాత్రం వేర్వేరు స్థాయిలలో వున్నవి. తెలుగులో శిక్షణ పొందిన స్టాఫ్ నర్సులకు, అదేభాషలో తర్ఫీదైన మంత్రసానులకు సంబంధించిన జీతాలస్కేళ్ళు ఒకేమాదిరిగా వున్నవి రోగులకు, ప్రభుత్వానికి తృప్తికరంగా వుండేటట్లు లోయర్ గ్రేడ్ సిబ్బందికి చెందిన యీ నర్సులు తమ ఉద్యోగ విధులను నిర్వహిస్తున్నారా అన్నదే ప్రశ్న. లోయర్ హాయ్యర్, గ్రేడ్ లకుచెందిన నర్సులు శిక్షణపొందుటకై నిర్ణయించిన కాలపరిమితిలో వ్యత్యాసమేమీలేదు.

ఆక్జిలరీనర్సు మంత్రసాని వృత్తుల నభ్యసించు విద్యార్థినులకు కొన్ని జిల్లా ఆస్పత్రులలో తెలుగులో శిక్షణ యివ్వబడుచున్నది మరికొన్ని చోట్లఆంగ్లంలో తర్ఫీదు యివ్వబడుచున్నది. శిక్షణ పొందే కాలంలో తెలుగు-ఆంగ్ల భాషలలో తర్ఫీదుపొందు యీ విద్యార్థినులకు ఒకేరకమైన స్టైపెండ్లు యివ్వబడుచున్నవి. ఈకోర్సులకు సంబంధించిన పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థినులు మెట్రన్లుగా అసిస్టెంట్లుగాను ఆక్జిలరీనర్సు మిడ్ వైఫ్‌లుగాను ప్రభుత్వం నియమిస్తున్నది. ఆంధ్ర ఆంగ్ల భాషలయి తర్ఫీదైనవారి జీతాల స్కేళ్ళలో వ్యత్యాసమేమీలేదు.

1956నవంబరు1 తర్వాత ఆస్పత్రులలో శాశ్వాతాధికంగా నియమితులైన నర్సుల ఉద్యోగాలను భాయంచేసేవిషయంలో వైద్యశాఖ డైరెక్టర్ గత జులై 15న పంపిన ఉత్తర్వుల దృష్ట్యా లోయర్ గ్రేడ్ స్టాఫ్ నర్సులలో చాలమంది 10రూపాయలుచలాన్‌తో సహా వారిదరఖాస్తులను వైద్యాధికారులకు పంపుకొన్నవారి ఉద్యోగాలు భాయంచేసినది లేనిది ఆ దరఖాస్తుదార్లకు తెలుపలేదని తెలుస్తున్నది. 1961 మార్చినెలలో జరిగిన నర్సింగ్ సూపర్నెంటెంట్లు నర్సింగ్ ట్యూటర్ల మహాసభలలోచేసిన తీర్మానందృష్ట్యా నిరుడు ఆగస్టు7న వైద్యశాఖ డైరెక్టర్ ఆంగ్ల భాషలో తర్ఫీదుఅయిన నర్సుల సర్టిఫికెట్లవిషయంలో చేసినసూచన చేశారు.

1956 నవంబరు 1వ తేదీకి ముందు నియమించబడ్డ లోయర్‌గ్రేడ్ నర్సులను యే పరీక్షలు ఉత్తీర్ణులుకాకుండానే వారిని హాయ్యర్ గ్రేడ్ నర్సులుగా గుర్తించటం తటస్థించింది. ఆ తర్వాత శాశ్వాతికంగా నియమించబడ్డ సిబ్బంది (స్టాఫ్)నర్సుల గ్రేడ్ పెంపుదలకు, వారిఉద్యోగాలుభాయంచేయడానికి పరీక్షలు కృతార్థులు కావాలన్న షరతులు విధించడానికిగల కారణము అంతుపట్టలేదని (యీ తరగతికిచెందిన) తెలుగులో శిక్షణ పొందిన నర్సులు అనుకోవటం జరుగుచున్నది విశ్వ విద్యాలయాలకు సంబంధించిన కోర్సులను అధికారికంగాజరిపే ఉత్తర ప్రత్యుత్తరాలను ప్రాంతీయ భాషలలోనే నిర్వహించాలన్న ప్రతిపాదనలు అయలుదేరే యీ రోజులలో తెలుగులో శిక్షణపొంది లోయర్ గ్రేడ్ నర్సులు గ్రేడు పెంచుటకు వారి ఉద్యోగాలు భాయంచేయుటకు,ప్రభుత్వం షరతులు నిబంధనలు విధించినందుకు వారు (నర్సులు) దిగ్భ్రాంతులవుతున్నారని తెలుస్తున్నది.

లోయర్ గ్రేడ్ నర్సులు యెదుర్కొంటున్న యిబ్బందులను పరిశీలించి న్యాయం చేకూర్చవలసిందని రాష్ట్రప్రభుత్వానికి అస్పత్రులలో శాశ్వాతికనిబ్బందిగా నియమితులైన (తెలుగులో శిక్షణ పొందిన) నర్సులు విజ్ఞప్తిచేశారు. ఈసందర్భంలో రాష్ట్ర వైద్యశాఖ డైరెక్టర్‌తో సంప్రదింపులు జరపవలసిందని అఖిల భారత లైగ్రేడ్నర్సులఅసోసియేషన్ రాష్ట్రీయ కార్యదర్శి అభ్యర్థన పంపాడు.

(మా. వి.)

మద్యనిషేధం వల్ల నిరుద్యోగసమస్య పెరిగే ప్రమాదం

భువనగిరి తాలూకా గౌడసంఘ అధ్యక్షుని హెచ్చరిక

భువనగిరి, మే 16

మద్యనిషేధం అమలు జరుపుతూ గీతపారిశ్రామికులకు వేరే ఉద్యోగ వసతి కల్పించనందువలన వివిధరాష్ట్రాలలో లక్షలాది గీతవనివారలు నిరుద్యోగులయ్యారనీ నిరుద్యోగసమస్య పెంచిన తులాంటి మద్యపాన నిషేధాన్ని ప్రభుత్వం వెంటనే రద్దుచేయాలని భువనగిరి తాలూకాలో గల గూడూర్, శాడ్‌పూర్ గ్రామాలలో గీతసహకార సభ్యుల సమావేశము పాల్గొంటిస్తూ తాలూకా గౌడసంఘ అధ్యక్షులు శ్రీ డి. కాం. పాపయ్య ఉద్ఘాటించారు. ఈ సమావేశాలు గత వారంలో జరిగాయి.

మద్యపాన నిషేధంవల్ల ఆంధ్రాప్రాంతంలో యితర రాష్ట్రాలలో గీతపారిశ్రామికులుఅనేకఇబ్బందులకు గురియగుచున్నారనీ గీత పారిశ్రామికులకు జన్మహక్కు అయిన వృత్తిపై నిషేధంపెట్టారనీ ఇది చాలాఅన్యాయమయిన విషయమనీ కొన్ని ప్రాంతాలలో మద్యనిషేధం అమలుజరిపినందువలన వారు జీవనవృత్తిని కోల్పోయారనీ నిషేధంపెట్టిన రాష్ట్రాలలోనే సుమారు 60 లక్షలమంది ప్రజలు నిరుద్యోగులయ్యారనీ ఆయన తన ప్రసంగంలో తెలిపారు. మన రాజ్యాంగవ్యవహారం ప్రతివ్యక్తికి తానుస్వేచ్ఛగా ఏ వృత్తినయినా స్వీకరించి అవలంబించేందుకు హక్కుఉంది. మద్యపాన నిషేధంవలన ఈ హక్కును గీత పారిశ్రామికులు కోల్పోయారు. యిది రాజ్యాంగవిరుద్ధం కూడా అని శ్రీ పాపయ్య పేర్కొన్నారు, త్వరలో మద్యనిషేధచట్టం తెలంగాణప్రాంతానికి కూడా వర్తింప చేయాలని ఆలోచనలో ఉన్నదని ఆయన యీ ఉద్దేశం పట్ల ఆందోళన వెల్లడించారు. మద్యనిషేధం మంచా చెడా అనే సమస్య గురించి ఇప్పుడు మనం చర్చించడం భావ్యంకాదనీ ఈ శాసనము వలన ప్రభుత్వానికి రాబడితగ్గడమేకాకుండ శాసనం నిష్ప్రయోజన మయిందనీ రాపుసార ఉత్పత్తి విచ్చలవిడిగా పెరిగిపోయిందనీ శ్రేయోరాజ్య నిర్మాణంకొరకు కృషిచేస్తామని చెప్పే ప్రభుత్వం సంప్రదాయకంగా అనుభవిస్తున్న కొందరి జీవనవృత్తిని తొలగించడం చాలా దారుణమనీ ఆయన అన్నారు. వివిధ చట్టాలవలన భూములను కోల్పోయిన భూస్వాములకు న్యాయమైన నష్టపరిహారమిస్తున్న ప్రభుత్వం గ్రామములలోఉన్న గ్రామ పట్వారీలకు ఇతర ఉద్యోగులకు కూడ వారు తమ వారసత్వ హక్కులను కోల్పోయినప్పుడు నష్టపరిహారం ఇస్తున్న ప్రభుత్వం గీత పారిశ్రామికులకు తగిననష్టం న్యాయం చేయకపోవడం చాలా శోచనీయమని ఆయన విమర్శించారు.

పారిశ్రామిక వివాదాలు

హైదరాబాదు, మే 16

ఒక ఉద్యోగిని పనినుంచి తొలగించినందుకు గుంటూరు ఖలరంగ్ అనవార మిల్లు యజమానులకు, కార్మికులకు మధ్య ఏర్పడ్డ వివాదాన్ని గుంటూరు కార్మిక న్యాయస్థానానికి నివేదించారు.

ఇద్దరిని పని నుంచి తొలగించినందుకు విజయవాడలోని ఫ్యాక్టరీ కార్మిక సంఘ ప్రతినిధులయిన షేక్ మహబూబ్, సి.హెచ్. గోపాల్‌లకు కొండపల్లిలోని సత్యనారాయణ అయ్యము, నూనెమిల్లు యజమానులకు మధ్య ఏర్పడిన తగాదాను కూడా గుంటూరు కార్మిక న్యాయస్థానానికి నివేదించారు.

బి.వి.ఎస్సి.ఎ.హెచ్. పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, మే 16

ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించిన బి-వి-ఎస్సి, ఎ హెచ్ పరీక్షల 1,2,3,4 విభాగాల ఫలితాలు దిగువ యివ్వబడినాయి:

ప్రథమ పరీక్ష (న్యూ)

ప్యాసయినవారు: 3 5 12 25 29 30 31 36 38 49.

ఆయా సబ్జెక్టులలో ప్యాసయిన వారు: 1 (ఎ-ఇ-స్టా) 2 (ఎ-ఎం-హై-ఫి- ఎ-ఇ-ఎస్), 4 ఎ-ఎం-హై-అనా-ఫి), 6 (అనా), 7 (ఫి), 8 (ఎ-ఎం-హై-ఫి-అనా), 9 (ఎ-ఎం-హై-ఫి-ఎ-ఇ-స్టా), 13 (ఎ-ఎం-హై-అనా-ఫి), 15 (అనా-ఫి), 16 (అనా-ఫి), 17 (ఎ-ఎం-హై-ఫి) 18 (అనా-ఫి), 20 (ఎ-ఇ-స్టా), 21 (ఎ-ఇ-స్టా), 22 (ఎ-ఇ-స్టా), 23 (ఫి), 24 (ఎ-ఎం హై-), 26 (ఎ ఇ-స్టా), 28 (ఫి), 32 (ఎ-ఎం-హై-ఫి-అనా), 35 (ఎ-ఎం-హై), 37 (ఎ-ఇ-స్టా), 41 (ఎ-ఇ-స్టా), 44 (ఫి), 45 (ఎ-ఎం-హై), 46 (ఎ-ఎం-హై), 47 (ఎ-ఎం-హై-ఫి-ఎ-ఇ-స్టా), 50 (అనా-ఫి).

ఎ-ఇ అగ్రికల్చరల్ ఎకనామిక్స్, స్టా-స్టాటిస్టిక్స్, ఎ.ఎం- యానిమల్ మేనేజిమెంటు, హై-హైజీన్, ఫి-ఫిజియాలజీ, అనా-అనాటమీ.

ప్రథమ పరీక్ష (ఓల్డు)

ప్యాసయినవారు: 53 కంప్లీటు చేసిన వారు: 65 67 68.

ఫిజియాలజీలో 57 59 62 63 అనాటమీలో 60 ప్యాసయినవారు.

రెండోపరీక్ష (న్యూ)

ప్యాసైనవారు: 71 73 77 81 83 89 90 91 92 98 100 101 102.

70 (ఫి). 75 (అనా) 76 (ఎ. ఎం, అనా) 78 (ఎ. హెచ్, పా) 79 (అనా) 80 (ఎ. హెచ్, అనా ఫి) 84 (అనా, పా) 85 (ఎ.హెచ్, అనా, పా) 86 (ఎ.హెచ్ అనా, (పా)87(ఎ హెచ్, అనా, పా) 88 (అనా పా) 93 (ఎ.హెచ్,అనా) 94 (పా) 95 (ఎ,హెచ్, అనా) 96 (అనా,పా) 99 (ఎ హెచ్,అనా,పా) 103(ఎ హెచ్, పా) 104(ఎ. హెచ్ అనా) 105 (పా) 106 (ఫి) 107 (ఫి) 108 (ఎ హెచ్,పా) 109 (ఎ హెచ్,పా) 112 (పా) 113 (అనా,ఫి,పా) 114 (పా)

ఎ. హెచ్- యానిమల్ హస్బెండి, పా-పారసిటాలజీ.

రెండవ పరీక్ష (ఓల్డు)

కంప్లీటు చేసినవారు: 116 23 26 28 29 31 నుండి 145 వరకు.

ఫిజియాలజీలో 117 120 125 127 ప్యాసైనారు 121 ఫిజియాలజీ పారసిటాలజీలోను 122 పారసిటాలజీలోను వెగ్గారు.

మూడో పరీక్ష

ప్యాసైన వారు : 148 50 51 54 62 65 70 74 76 78 80 85 86 89 91 93 95 99 202.

కంప్లీటు చేసిన వారు : 205 10 11 12 13 14 15.

ఆయా సబ్జెక్టులలో నెగ్గిన వారు : 146 (ఫార్మ పాథా) 147 (ఎ హెచ్) 149 (ఎ హెచ్) 153 (ఎ హెచ్) 155 (ఫార్మ) 156 (ఎ హెచ్) 157 (ఫార్మ పాథా) 158 (ఎ హెచ్ పాథా) 159 (ఎ హెచ్ పాథా) 160 (ఫార్మ పాథా) 161 (ఎ హెచ్ పాథా) 163 (ఫార్మ) 164 (ఎ హెచ్ పాథా) 166 (పాథా) 169 (ఎ హెచ్) 171 (ఎ హెచ్) 172 (ఎ హెచ్ పాథా) 173 (ఎ హెచ్) 175 (పాథా) 177 (ఎ హెచ్) 179 (ఎ హెచ్ పాథా) 181 (ఎ హెచ్) 183 (ఎ హెచ్ పాథా) 187 (ఎ హెచ్ పాథా) 194 (ఎ హెచ్) 200 (ఎ హెచ్ పాథా) 201 (ఎ హెచ్) 203 (ఫార్మ) 204 (ఫార్మ) 206 (ఫార్మ) 207 (ఫార్మ).

ఫార్మ - ఫార్మశాలజీ, పాథా-పాథాలజీ.

నాల్గో పరీక్ష

ప్యాసైనవారు: 217 19 24 25 26 27 31 34 35 42 49 53 60 67.

కంప్లీటు చేసినవారు : 270 71 72 75 76 77 78 79 80 81 82 83 84 85 86 87 88 89 90 91 92.

ఆయా సబ్జెక్టులలో నెగ్గినవారు: 218 (మె) 221 (ఎ.హెచ్.మె) 222 (మె) 223 (మె) 230 (మె) 232 (మె) 233 (ఎ.హెచ్.మె) 236 (మె) 237 (ఎ. హెచ్. సర్జ) 238 (సర్జ) 239 (మె) 240 (మె) 243 (ఎ.హెచ్.మె) 247(మె.సర్జ) 248 (మె, సర్జ) 250 (మె) 251 (ఎ.హెచ్.) 255 (మె. సర్జ) 256 (మె, సర్జ) 258 (మె) 261 (ఎ.హెచ్.) 262 (ఎ హెచ్.మె) 263 (మె) 266 (సర్జ) 269 (ఎ.హెచ్.) 273 (సర్జ).

మె.-మెడిసిన్, సర్జ-సరరీ.

థాయిలాండ్‌కు అమెరికా జెట్ ఫైటర్ల రాక

సీటో రాజ్యాలు కూడా తమ దళాల్ని పంపించాలని సూచన

హోనలూలు, మే 13

అమెరికా నౌకాదళానికి చెందిన జెట్ విమానాలు థాయిలాండ్‌లో దిగడం ప్రారంభమైందని ఒక నౌకాశ్రాఖప్రతినిధి నిన్న ప్రకటించాడు.

ఈ జెట్ విమానాలు థాయిలాండ్ సరిహద్దుల సంరక్షణకు పంపబడుతున్నాయని తెలుపబడింది. ఈ ఫైటర్ విమానాల యూనిట్లు ఆగ్నేయాలో యీవరకేఉన్న దళాలనుండి తెప్పించబడ్డాయి.

సీటో రాజ్యాలు కూడా థాయిలాండ్ రక్షణకు తమ తమ దళాల్ని పంపించడం మంచిదని అమెరికా సూచించినట్లు థాయి రక్షణ వర్గాల ద్వారా తెలిసింది.

థాయిలాండ్‌కు చేరుతున్న జెట్ విమానాలు ఫిలిప్పీన్స్ నుండి తెప్పించబడుతున్నాయని తెలుస్తున్నది. 20-25 విమానాలు ఉండే ఫ్యాక్షర్లు రెండు థాయిలాండుకు వస్తున్నాయి. హవాయి నుండి విమానాల్లో మరో వెయ్యిమంది సైనికులుకూడా థాయిలాండుకు పంపబడుతున్నారట.

పరిశ్రమల నిర్వహణలో కార్మిక భాగస్వామ్యం

విఫలమైనట్లు ఒక అభిప్రాయమున్నదని శ్రీ గురుమూర్తి

హైదరాబాదు, మే 16

పరిశ్రమల నిర్వహణలో కార్మిక భాగస్వామ్యము ఒక విఫలమైన పద్ధతి అనే అభిప్రాయము ఉన్నట్లు కార్మిక మంత్రి శ్రీ వి.వి. గురుమూర్తి నేడు పేర్కొన్నారు.

ఈ వ్యవహారములో అంచనాలు-అమలుకు చెందిన సంఘము విచారణ జరిపి వెనువెంటనే నివేదిక సమర్పించాల్సిందిగా కోరబడినట్లు ఆయన తెలిపారు.

కార్యాలయం మార్పు

హైదరాబాదు, మే 16

వరంగల్‌లోని జిల్లా ప్రజా సంబంధాల అధికారి కార్యాలయాన్ని, ప్రాంతీయ యాత్రా సమాచారాధికారి కార్యాలయాన్ని సుబేదారి నుంచి హనుమకొండ చౌరస్తా వద్దగల సూర్యభవన్‌కు మార్చారు.

రాకపోకలు

ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ యస్. ఆర్. వై శివరామప్రసాద్ మే 17 వ తేదీ సాయంత్రం 6 గంటలకు విజయవాడకు బయలుదేరతారు. ఆయన పానుగల్లు, నిమ్మకూరు, చౌటుపల్లి, మచిలీపట్నం, దాలిపర్రు, చల్లపల్లి, మేరకనపల్లి, ఆవనిగడ్డ, ఎడ్లలంకలలో పర్యటించి మే 20 వ తేదీకి ఉదయం రెండు గంటలకు హైదరాబాద్ వస్తారు.

న్యాయ సమాచారశాఖల మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు మే 19 వ తేదీ సాయంత్రం 5 గంటలకు తమ స్వగ్రామం, గుండారంలకు బయలుదేరి వెళ్లి హనుమకొండలో కూడా పర్యటించి మే 21 వ తేదీ ఉదయం 10 గంటలకు హైదరాబాదు వస్తారు.

ముఖ్యమంత్రి డాక్టర్ నీలం సంజీవ రెడ్డి మే 25 వ తేదీ సాయంత్రము 6-45 గంటలకు విమానంలో ఢిల్లీకి బయలుదేరుతారు. ఆయన 28వ తేదీన మద్రాసు వెళ్ళి మే 30వ తేదీకి విజయవాడ వెళ్ళి 31 వ తేదీ సాయంత్రం 5-35 గంటలకు హైదరాబాదు తిరిగి వస్తారు.

ఆంధ్రకేసరి టంగుటూరి

ప్రకాశంపంతులు వర్ధంతి దినమయిన మే 20 న ఆయన మనుమనిచే చితాభస్మం సంగంలో కలుపబడుతుంది

సనత్‌నగర్ పారిశ్రామిక వాడ

మునిసిపల్ లిమిట్సునుండి వేరుచేయాలని ప్రభుత్వప్రతిపాదన

హైదరాబాద్, మే 16

సనత్‌నగర్ పారిశ్రామిక ప్రాంతం హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోనే ఉన్నదని దీనిని వేరు చేయవలెనని రాష్ట్ర ప్రభుత్వము కోరగా కార్పొరేషన్ స్టాండింగ్ కమిటి ఆప్రతిపాదనను అంగీకరించలేదని నేడు మునిసిపల్ కార్పొరేషన్ విడుదల చేసిన ప్రకటనలో స్పష్టము చేయబడింది.

ఎర్రగడ్డప్రాంతం మాత్రం హైదరాబాదు మునిసిపల్ లిమిట్సులోలేదట. రాష్ట్ర ప్రభుత్వము సనత్‌నగర్‌లోని ఒక్కపారిశ్రామికవాడను మున్సిపల్ లిమిట్స్‌నుండి వేరుచేయాలని లేదా అమలుపరిశ్రమలయి దిగుమతి చేసుకునే ముడి సరుకులపై మున్సిపల్ పన్నును మినహాయించాలని కోరగా మున్సిపల్ స్టాండింగ్ కమిటి అంగీకరించలేదు.

స్టాండింగు కమిటి నిర్ణయాన్ని పునఃపరిశీలించుకోవలసినదిగా మున్సిపల్ కమిషనర్ కోరారట.

ఆంధ్ర యూనివర్సిటీ సెనేటుకు ఎన్నికైన ఎం. ఎల్. ఏ. లు

హైదరాబాద్, మే 16

ఆంధ్ర యూనివర్సిటీ సెనేటుకు ఈ దిగువ ఎం. ఎల్. ఏ. లు ఎన్నికైనట్లు ప్రకటింపబడింది.

కొత్తపల్లి పున్నయ్య (శ్రీకాకుళం) పి. సుందరయ్య (విజయవాడ) వీరభద్రరావు(రాజమండ్రి),ఇ.సుబ్బారావు (రేపల్లె), జి. రామయ్య చౌదరి (నరసరావుపేట), భాట్టం శ్రీరామమూర్తి (విజయనగరం).



రేపే బ్రహ్మాండమైన విడుదల

శ్రావ్యమైన పాటలు, ఉత్తమ వినోదముతో ప్రముఖనటవర్గముచే నటించబడిన మహోజ్వలపౌరాణిక చిత్రం.

విశ్వశాంతి పిక్చర్స్

దశావతారములు

(తెలుగు)

పాటలు, మాటలు, సముద్రాల (జూనియర్ & సీనియర్)

సంగీతం: పామర్తి

దర్శకత్వం: పి. జి. మోహన్

రీగల్ రాహత్ మహల్ చిత్రా

ఖైరతాబాద్ ముషీరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

మరియు రామా- వరంగల్

అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

18-5-62 (రేపు) సా॥ 2-30 కు మహత్తరమైన విడుదల

భర్త సంతోషమునకై తన జీవితమునే త్యాగంచేసిన స్త్రీ పవిత్ర గాథ.

చిత్రకళా సమర్పించు

"ప్రాయశ్చిత్తం" (తెలుగు)

తా॥ శివాజిగణేశన్, బి. సరోజాదేవి

దర్శకత్వం: ఎ. భీమ్‌సింగ్

ప్రభాత్ హైద్రాబాద్ అలంకార్ సికింద్రాబాద్

—విజయ విడుదల

జెకోస్లావేకియా సాంకేతిక నిపుణుల బృందం చర్చలు

దాదాపు 40 పరిశ్రమలకు యంత్ర సహాయం చేయగలమని వివరణ

హైదరాబాదు, మే 16

శ్రీ ప్రవద వాయకత్వాన నలుగురు సభ్యులుగల జెకోస్లవేకియా సాంకేతిక నిపుణుల సంఘము రాష్ట్ర లఘుపరిశ్రమల మంత్రి డా॥ఎం.ఎస్. లక్ష్మీనరసయ్యను నేడు యిక్కడ కలుసుకొని జెకోస్లవేకియా సహకారముతో రాష్ట్రములో మధ్యతరహా లఘుపరిశ్రమలు నెలకొల్పే ప్రతిపాదనలనుగురించి సంప్రదింపులు జరిపింది.

జెకోస్లవేకియా సాంకేతికనిపుణుల సంఘం భారతదేశంలో పర్యటనచేస్తూ ఆంధ్రప్రదేశ్‌లో 6రోజుల పాటు గడుపుటకు యిక్కడకు వచ్చింది. ఈ నిపుణులబృందం రాష్ట్రంలో జరిపే పర్యటనలో స్థానిక పరిశ్రమలను సనత్‌నగర్‌లోని పారిశ్రామికవాడను సందర్శించి వ్యవసాయము, పరిశ్రమలు, మత్స్యశాఖలకుచెందిన అధికారులతోను స్థానిక పారిశ్రామికవేత్తలతోను పలహాలు సంప్రదింపులు జరుపుతుంది.

నేడు లఘు పరిశ్రమల మంత్రితో యీసాంకేతిక నిపుణులు మంతనాలు జరిపే సమయంలో 40 వరకు మధ్యతరహా లఘు పరిశ్రమలను పేర్కొన్నారనీ ఈపరిశ్రమలు నెలకొల్పుటకు జెకోస్లవేకియానుంచి సాంకేతిక నిపుణులు యంత్రపరికరాల సహాయం అందజేయగలరనీ తెలుపబడినది. దట- ఈ 40 పరిశ్రమలలో దుస్కుయిరుము పరిశ్రమ, టైపీసుల (గడియారాలు) పరిశ్రమ, సైకిల్ టైర్లు ట్యూబులు ఉత్పత్తి, పరిశ్రమలు చేరివున్నాయి

తా॥ శివాజిగణేశన్, బి. సరోజాదేవి

దర్శకత్వం: ఎ. భీమ్‌సింగ్

ప్రభాత్ హైద్రాబాద్ అలంకార్ సికింద్రాబాద్

—విజయ విడుదల

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd Golkonda Printing Press Hyderabad A.P.

ఊరగాయలకు పరిశుభ్రమైన కారపు పొడి

సరసమైన ధరలకు లభించును.

మేఘజీ జీవరాజ్ షా

బేగంబజార్, హైదరాబాద్

ఫోన్ : 4294.

(Saba.)

11 వ సోలో వారం

తెమిసీ వారి:

ఘరానా

GEMINI'S GHARANA

దర్శకత్వం: ఎస్. ఎస్. వాసన్. సంగీతం: రవి.

తా॥ రాజేంద్రకుమార్, ఆపాపరేఖ.

జమ్‌ఖుడ్ - హైద్రాబాద్.

రోజు 3 ఆటలు: 3-00, 6-15, 9-30

పైడియా - వరంగల్

న్యూ మదన్- గుల్బర్గా

శారదా - నాందేడ్

రీగల్ - లాతూర్

న్యూ థియేటర్ (ఆదిలాబాద్)

విజయ - హన్మకొండ

—మహేశ్వరి కంపెని విడుదల.

Screen.

మే 18 శుక్ర, 19 శని, 20 ఆదివారములు

ఉ॥ 10-30 గం॥

ప్రత్యేక ఆటలు:

"దాసి"

తా: ఎన్. టి. రామారావు, లక్ష్మీరాజ్యం.

సుభాష్ టాకీస్

ముషీరాబాద్

నేడే చూడండి:

జి. కె. ప్రొడక్షన్స్

పవిత్ర ప్రేమ

(తెలుగు)

తా: సావిత్రి, బి. సరోజాదేవి, పాపుకార్ జానకి.

రహత్ మహల్

ముషీరాబాద్

చిత్రా- సికింద్రాబాద్

ఆటలు: 6-00, 9-30.